విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7_50	రు. 8_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

7a148

సంపుటి 24 సంచిక 313 | విజయవాడ 21—2—75 శుక్రవారం | 6 పేజీలు 25 పైసలు

‘పి. సి. సేథీ ఎన్నిక సరైనదే’

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

1972 లో ఉజ్జయిని నార్త్ శాసనసభ నియోజకవర్గం నుండి సర్వప్రథమ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ ఎన్నికను సవాలు చేస్తూ పెట్టుకొన్న అప్పీలును సుప్రీంకోర్టు నేడు కొట్టివేస్తూ, ఎన్నిక సరైనదేనని తీర్పిచ్చింది.

ఇదీ లోకం

నీకు లాటరీలో డబ్బు వచ్చే యోగం వుందయ్యా.

రైల్వే ఉద్యోగుల సర్వీస్‌బ్రేక్ రద్దు

రు. 39 కోట్లమేరకు సరకులరవాణా ఛార్జీల పెంపుతో రైల్వే బడ్జెట్

ప్యాసింజర్ రేట్లు యథాతథంగా కొనసాగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

విచ్ఛిన్నకర హింసాచర్యలకు తలపడినవారి మినహా గత మేలో జరిగిన రైల్వే సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులందరి సర్వీస్ బ్రేక్ రద్దు అవుతుంది. నూతన రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడు రైల్వే బడ్జెట్ ప్రవేశపెడుతూ యీ విషయం వెల్లడించారు.

ప్యాసింజరు ఛార్జీల్లో ఎట్టి మార్పులుండవు. రు. 39 కోట్లు అదనపు వసూళ్లు వచ్చే విధంగా సరకుల రవాణా ఛార్జీలు స్వల్పంగా మార్పు చేశారు.

ఆహారధాన్యాలు, ఇనుప ఖనిజం మాంగనీస్ సీసు ఖనిజం రవాణా ఛార్జీలను క్రమబద్ధం చేయటంవల్ల 1975-76 లో రు. 39 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని శ్రీ త్రిపాఠి ప్రకటించారు.

బొగ్గు కొరత కారణంగా రద్దయిన దాదాపు 600 రైళ్ళను మార్చి ఒకటవ తేదీ నుండి పునరుద్ధరించటం జరుగుతుందని ప్రకటించారు.

రవాణా ఛార్జీలకు సంబంధించి చేసిన రెండుమార్పులు ఏప్రిల్ ఒకటవ తేదీనుండి అమలులోకి వస్తాయి.

ఆహారధాన్యాలను అదనపు ఆదాయం పొందేందుకుగాను స్టాండర్డ్ టారిఫ్ విభాగంలోకి చేర్చటం జరుగుతుంది. దానివల్ల రు. 36 కోట్లు వస్తుంది. ఆహారధాన్యాలలో గోధుమలు, బియ్యం, జొన్నలు అపరాలుకూడ కలిసి వుంటాయి.

ఎగుమతికి ఉద్దేశింపబడిన ఇనుపఖనిజం మాంగనీస్ ఖనిజం రవాణా ఛార్జీలలో మార్పువల్ల మిగతా రు. 3.50 కోట్లు లభిస్తాయి.

1974-75 సవరించిన అంచనాల ప్రకారం మొత్తం రు. 145.98 కోట్లు లోటు వుండగా 1975-76 బడ్జెట్‌లో రు. 23.03 కోట్లు మిగులును చూపించటం జరిగింది.

ఆహారధాన్యాలపై పెంపు కిలోగ్రాము మీద రెండున్నర పైసలవరకు వుంటుంది.

ఆహారధాన్యాల ఛార్జీల హెచ్చింపును మంచి రాబీ పంటలు భరించగలవని శ్రీ త్రిపాఠి అన్నారు.

ఆహార ధాన్యాల రవాణాపై వస్తున్న ప్రస్తుత నష్టాన్ని యీ ఛార్జీల పెంపువల్ల పూడ్చుకోవటం జరుగుతుంది.

మొత్తం ఆహార ధాన్యాలలో సగభాగాన్ని ప్రభుత్వ సంస్థలు రవాణా చేయుచుండగా, మిగిలిన సగభాగాన్ని ప్రైవేట్ వ్యాపారులు రవాణా చేస్తున్నారు.

సమ్మె తర్వాత పరిస్థితి

ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల ఫలితంగా సమ్మె అనంతరం రవాణా యథాస్థితికి వచ్చిందని శ్రీ త్రిపాఠి అన్నారు.

ప్రస్తుత సంవత్సరం మొదటి 8 నెలలలో గత సంవత్సరం అదే కాలంలోకన్నా 2200 లక్షలమంది ప్రయాణీకులను చేరవేయటం తగ్గిందన్నారు. తగ్గుదలకు మేలో కార్మికుల సమ్మె, అనివార్యంగా రైల్వే రైళ్ళను రద్దుచేయటం కారణాలని మంత్రి అన్నారు.

1975-76 లో పరిస్థితి మెరుగుగా కనిపించినప్పటికి గతంలో వున్నంత విరివిగా ఆశాజనకంగా లేదన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ, మైనింగ్ రంగాలలో కనిపిస్తున్న ఆశాజనక పరిణామాల దృష్ట్యా రైల్వేలలో రవాణా మరింత పెరుగుతుందనే ఆశ వున్నదన్నారు. 1975-76 లో మొత్తం 2100 లక్షల టన్నులను చేరవేయాలనే లక్ష్యాన్ని పెట్టుకోవటం జరిగింది.

నిర్వహణ వ్యయంలో [illegible] రు. 50 కోట్ల పొదుపును 1974-75 లో సాధించటం జరిగింది.

కార్మిక సంబంధాలు

రైల్వే సంబంధాలను ప్రస్తావిస్తూ గత కొద్ది నెలల కాలంలో మరింత ఎక్కువ బాధ్యతను, కర్తవ్యంపట్ల దీక్షను రైల్వేకార్మికులు ప్రదర్శిస్తున్నారన్నారు.

ఉత్పాదన సాధించిన అభివృద్ధి దృష్ట్యా హింసా, విచ్ఛిన్న చర్యలకు పాల్పడిన వారిని మినహా మిగతావారందరి సర్వీసు బ్రేకును రద్దుచేయాలని నిర్ణయించటం జరిగిందన్నారు. మంచి పారిశ్రామిక సంబంధాలను నెలకొల్పేందుకుగాను తమ క్రింద పనిచేసే ఉద్యోగులతో సీనియరు అధికారులు ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సర్వీసుకు సంబంధించిన అంశాలను త్వరితంగా, సానుభూతితో పరిష్కరించవలసిందిగా జోనల్ రైల్వే అధికారులకు ఆదేశించటం జరిగింది.

సమగ్ర పథకం

అన్నిస్థాయిలలో నాన్‌గజిటెడ్ ఉద్యోగాలకు సంబంధించి అనేక ఉద్యోగాలను అప్‌గ్రేడ్ చేసే పథకానికి రైల్వేబోర్డు తుది మెరుగులు దిద్దుతున్నదని తెలిపారు. ఉద్యోగుల ప్రమోషన్ అవకాశాలను యిది పెంచుతుంది.

వచ్చే ఆర్థిక సంవత్సరమంది స్టాఫ్ బెనిఫిట్ ఫండుకు ప్రభుత్వ మిస్తున్న రు. 4.50 కోట్లను రెట్టింపు (రు. 9 కోట్లు) చేయటం జరుగుతుంది.

ఇబ్బందుల సంవత్సరం

1973-74 సంవత్సరం రైల్వేలకు సంబంధించి నిజంగా యిబ్బందులు, వత్తిడితో కూడుకున్న సంవత్సర మన్నారు. 1974-75 సంవత్సరంలో కూడ యిదే పరిస్థితి కొనసాగింది.

1974-75 బడ్జెట్ అంచనాలలో రు.52.79 కోట్ల లోటు వుంటుందని అంచనా వేయగా, సమ్మె ఫలితంగా రైల్వే ఆదాయం రు. 93.45 కోట్లు తగ్గిన ఫలితంగా లోటు రు. 140 కోట్లకు పెరిగిందన్నారు.

వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత

నూతన రైల్వే లైన్ల నిర్మాణం, మీటర్‌గేజ్‌నుండి బ్రాడ్‌గేజ్ మార్పులకు సంబంధించి ఆర్థికంగా వెనుకబడినప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత యివ్వటం జరుగుతుందని ప్రకటించారు.

నిధుల కొరత కారణంగా కొత్త రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టటం సాధ్యం కాదన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సంస్థకు ఆరోగ్యకరమైన రాబడి సాధించే ఉమ్మడి లక్ష్య సాధనకు, రైల్వేల నిర్వహణ సామర్థ్యం పెంచేందుకు అన్నిరకాల ప్రయత్నిస్తామని శ్రీ త్రిపాఠీ హామీ యిచ్చారు.

సరైన వేళలకు రైళ్ళు వచ్చేవిధంగా కృషి చేయటం జరుగుతుంది. రైల్వే వినియోగదారులకు ఎక్కువ సంతృప్తికర సర్వీసులను కల్పించటం జరుగుతుందన్నారు.

రైల్వే బడ్జెట్ సంగ్రహ స్వరూపం

(కోట్ల రూపాయలలో)

	1973—74	1974—75 బడ్జెట్ అంచనా	1975 సవరించిన అంచనా	1975—76 బడ్జెట్ అంచనా
మొత్తం ట్రాఫిక్ ద్వారా ఆదాయం	1137 89	1427.15	1401.15	1670.86
మొత్తం నిర్వహణ వ్యయం	935 33	1148.37	1191.55	1298 28
ఆదాయం నుండి రిజర్వు ఫండ్‌కు చెల్లించిన తరుగు	115.00	115.00	115 00	115 00
పెన్షన్ ఫండ్‌కు చెల్లింపులు	16.00	18.00	18.00	17.00
ఇతర వ్యయం	16.15	16.90	17.46	19 67
మొత్తం వ్యయం	1082.48	1298.27	1340.01	1449.95
నికర రైల్వే ఆదాయం	55.41	128.88	61.14	220.91
జనరల్ రెవెన్యూలకు చెల్లింపులు	170.92	181.67	189.33	197.88
నికర మిగులు లేక లోటు	—115.51	—52.79	—128.19	+23.03

బెనర్జీ ప్రభృతుల డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

మే సమ్మె సందర్భంగా అరెస్టు చేసిన రైల్వే ఉద్యోగులను విడుదల చేయాలని, కేసులు ఉపసంహరించుకోవాలని, వారిని తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని నేడు లోక్‌సభలో రైల్వే బడ్జెట్ ప్రతిపాదన సందర్భంగా కమ్యూనిస్టుసభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ ప్రభృతులు డిమాండు చేశారు.

కమ్యూనిస్టు సభ్యులతో పాటు యితర సభ్యులుకూడ చేరి అభ్యంతరాలు చెప్పటంతో బడ్జెట్ ప్రతిపాదనలో ఏడు నిమిషాల ఆలస్యం జరిగింది.

ఉద్యోగుల సమస్యలపై సభ్యుల అభ్యంతరాలను స్పీకర్ త్రోసిపుచ్చారు. అయితే కమ్యూనిస్టు సభ్యులు యీ సమస్యపై ప్రకటన చేయాలని పట్టుబట్టటంతో కాంగ్రెసు సభ్యులు పెద్దగా కేకలువేశారు. తర్వాత పరిస్థితి సద్దుమణిగిన తర్వాత రైల్వే మంత్రి బడ్జెట్ ప్రతిపాదించారు.

జ్యోతిష్కుని ప్రభుత్వం

రైల్వే బడ్జెట్ ప్రతిపాదన సమయాన్ని మూడు గంటలనుండి నాలుగు గంటలకు మార్చటానికి నూతన రైల్వే మంత్రి జ్యోతిష్కుడు యిచ్చినసలహా కారణమా

ఛూవాన్‌బిన్‌కు ఘనస్వాగతం

హైదరాబాదు, ఫిబ్రవరి 20

భారత దేశంలోని ఉత్తర వియత్నాం రాయబారి ఛూవాన్‌బిన్ నేటి సాయంత్రం యిక్కడికి వచ్చిన సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు భారత ప్రభుత్వంపూర్తి దౌత్యస్థాయిగుర్తింపు యిచ్చిన తరువాత వియత్నాం రాయబారి యిక్కడికి రావటం యిదే ప్రథమం.

విమానాశ్రయంలో స్వాగతమిచ్చిన వారిలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర, శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, హైదరాబాద్ నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అమలోక్‌రామ్, సహాయ కార్యదర్శి శ్రీ యూసఫ్, నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎ. రాములు, రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ [illegible], శ్రీ [illegible] రావు, యువజన నాయకులు శ్రీయుతులు యస్. సుధాకరరెడ్డి, ఎ. పుల్లారెడ్డి ప్రభృతులు వున్నారు. శ్రీ ఛూవాన్‌బిన్‌ను పూలదండలతో సత్కరించారు.

యువజన, విద్యార్థి, కార్మిక రైతు,కార్మికులు "వియత్నాం సోదరులారా - మేము మీ వెంట వున్నాం, అమెరికా సామ్రాజ్య వాదం...డౌన్ డౌన్" తదితర నినాదాలతో స్వాగతం పలికారు.

కోర్టు డిక్రీలున్నా అర్హతలపైననే భూముల మార్పిడికి అనుమతి

చట్టంలోనినిబంధనను ఉటంకిస్తూ మంత్రి నర్సారెడ్డిహామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 20

నల్గొండజిల్లా దేవరకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్‌కోర్టులో 1974 డిసెంబరులో 141 సివిల్ కేసులు దాఖలు చేయబడ్డాయని ఈ కొన్ని కేసుల్లో డిక్రీలద్వారా భూముల బదిలీలు జరిగాయని రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి నేడు శాసనసభలో ధృవీకరించారు.

అయితే, 10 ఎకరాల మాగాణి లేదా 25 ఎకరాల మెట్టగల ఆసామి భూమికి డిక్రీ లభించినా భూపరిమితి చట్టంప్రకారం ఆ మార్పు చెల్లనేరదని ఆయన తెలిపారు.

భూసంస్కరణల చట్టాన్ని 1975 జనవరి నుండి అమలులోకి తెస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

దేవరకొండ తాలూకాలో కోర్టు డిగ్రీల ద్వారా భూముల బినామీబదిలీలు జరుగుతున్న విషయాన్ని కమ్యూనిస్టుసభ్యులు శ్రీ వి. రామశర్మ సభాదృష్టికి తెచ్చారు. 376 ఎకరాల భూమిగల శ్రీ మదని వాసుదేవరావు అనే భూస్వామి తనకు వ్యతిరేకంగా 40 డిగ్రీలు జారీచేయించుకొన్నాడని ఆయన వెల్లడించారు.

కొన్ని కేసుల సందర్భంలో కోర్టు డిక్రీ ద్వారా భూముల బదిలీలు జరిగాయనీ, అయితే యీ బదిలీలు రెవిన్యూ రికార్డులలో అమలు జరుగలేదనీ, సివిల్‌కోర్టు డిక్రీలు రెవిన్యూ రికార్డులలో [illegible] సమయంలో చేర్పబడతాయని రెవిన్యూమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి భూసంస్కరణలచట్టంలోని ఒక నిబంధనను ఉటంకిస్తూ, పదిఎకరాల మాగాణి లేదా 25 ఎకరాల మెట్టగల ఆసామి భూమికోర్టు డిగ్రీద్వారా బదిలీ జరిగినా చెల్లనేరదని వెల్లడించారు.

అనుబంధి సమయంలో బదిలీల అర్హతను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ యిచ్చారు.

సివిల్ కేసులుగల వ్యక్తుల జాబితాను సభకు సమర్పిస్తానని మంత్రి హామీ యిచ్చారు.

ధాన్యంధర పెంపుకు నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 20

రైతులపట్ల ప్రభుత్వానికి పూర్తి సానుభూతి వున్నదని, అయితే ధాన్యం కనీస ధర పెంచటం జరగదని, ఆ విధంగా చేస్తే ధరలు మరింతగా పెరిగే అవకాశం వున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు.

ఆహారధాన్యాలకు గిట్టుబాటు ధర చెల్లించే విషయం యీరోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకు వచ్చింది.

రైతులకు సబ్సిడి యిచ్చేందుకు లేక మొత్తం మిగులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ పంపిణీ యంత్రాంగం ద్వారా పంపిణీకి ముఖ్యమంత్రి నిరాకరించారు. కనీస ధర గిట్టుబాటుకాదనే అభిప్రాయంతో ప్రభుత్వం వున్నందున ఉత్పత్తిలో కొంత భాగాన్ని లెవీ క్రింద తీసుకుని, మిగతా మొత్తాన్ని మార్కెట్ ప్రకారం రైతులు అమ్ముకునేందుకు అనుమతిస్తున్నదని శ్రీ వెంగళరావు అన్నారు.

మధ్య దళారీలను తొలగించిన పక్షంలో కనీస ధరను పెంచిన ధరలు పెరిగిపోవని ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. శ్రీకృష్ణ అన్నారు.

దీనికి సంబంధించిన వివరమైన చర్చకు అనుమతించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు. ఆ విధంగా యిస్తే దానిని తాను పరిశీలించగలనని హామీ యిచ్చారు.

అంతకుముందు శ్రీ పరశురామ నాయుడు ప్రధాన ప్రశ్నకు మున్సిపల్ శాఖమంత్రి శ్రీ [illegible]నాయుడు సమాధానమిస్తూ పెరిగిన ఉత్పత్తి వ్యయందృష్ట్యా ధాన్యానికి నిర్ణయించిన కనీసధర సరిపోదనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ వెంగళరావు తెలిపారన్నారు. క్వింటాలుకు రు. 94 లు వుండాలని ముఖ్యమంత్రి సూచించలేదని శ్రీ [illegible]నాయుడు అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తి నిర్వహణ వ్యయంపై విచారణ జరిపే ప్రతిపాదనేదీ లేదని మంత్రి తెలిపారు.

వ్యవసాయ ధరల కమిషన్ అవసరమైన సమాచారాన్ని సేకరించి, అన్ని విషయాలు దాని మూలంగా పరిగణనలోకి తీసుకుని ధర నిర్ణయిస్తుందన్నారు.

టోల్ గేట్ పన్ను వసూలు

ముఖ్యమైన బ్రిడ్జిల మీదుగా పోయే మోటారు వాహనాల నుండి టోల్ గేటు పన్ను వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ పి.హెచ్. వెంకట్రావు అన్నారు.

ఈ చర్యద్వారా అదనంగా కోటి రూపాయల ఆదాయం వస్తుందని భావిస్తున్నట్లు శ్రీ యం. నాగిరెడ్డి (సి.పి.ఐ.) ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జూపూడి మహేంద్రల మధ్య వాగ్వివాదం

హైదరాబాద్ ఫిబ్రవరి 20

శాసనసభ సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ నేడిక్కడ శాసన మండలిలో బడ్జెటు చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన జనసేవాదళ్ శిక్షణా శిబిరాలపై వక్రంగా చిత్రీకరించటానికి ప్రయత్నించగా శ్రీ జూపూడికి, కమ్యూనిస్టుసభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్రకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది.

మాజీసైనికులవద్ద కమ్యూనిస్టుపార్టీ శిక్షణను ప్రారంభించారని శ్రీ జూపూడి సభలో తెలియజేస్తూ "మమ్మల్ని అంటారు మీరు ఆర్.ఎస్.ఎస్.కి ట్రైనింగ్ యిస్తున్నారని" అన్నారు.

అంతలో శ్రీ మహేంద్ర "లేచి మీరు ధనిక వర్గాలకు రక్షణగా ఆర్.ఎస్.ఎస్.కు ట్రైనింగ్ యిస్తున్నారు. మేం పేదప్రజల రక్షణకై తయారవుతున్నాం" అని జవాబిచ్చారు.

కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి వాక్యానికి శ్రీ మహేంద్ర అడ్డుతగులుతో సభలో కొద్దిసేపు యిద్దరి మధ్యా వాగ్వివాదం జరిగింది.

జూపూడి : శ్రీ మహేంద్ర నాకు యీ విధంగా అడ్డుతగిలితే సమయం అధికంగా యివ్వాలి అధ్యక్షా!

మహేంద్ర: మీరు యీ విధంగానే ప్రసంగిస్తే మీ ప్రసంగాన్ని యిక ఏ మాత్రం ముందుకు సాగనివ్వలేను.

వెంటనే శ్రీ యజ్ఞనారాయణ తన ధోరణి మార్చుకొనిగాని ప్రసంగాన్ని కొనసాగించలేక పోయారు.

ఏకగ్రీవంగా యస్.బి. చావన్ ఎన్నిక

బొంబాయి, ఫిబ్రవరి 20

మహారాష్ట్ర శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకులుగా శ్రీ యస్. బి. చావన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆయన రేపు నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తారు.

శ్రీమతి సరస్వతీ సుబ్బయ్య ఎన్నిక

పుదుచ్చేరి మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్‌గా

పుదుచ్చేరి, ఫిబ్రవరి 20

కమ్యూనిస్టు నాయకురాలు శ్రీమతి సరస్వతీ సుబ్బయ్య నేడు పుదుచ్చేరి మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ఆమెకు 18 ఓట్లు రాగా, ఆమెతో పోటీ చేసిన డి. ఎం. కె. అభ్యర్థి సీతావేదనాయకమ్‌కు 13 ఓట్లు వచ్చాయి.

30 మంది సభ్యులుగల మున్సిపల్ కౌన్సిల్‌లో డి.ఎం.కె.కు 10, కమ్యూనిస్టుపార్టీకి 9, కాంగ్రెస్‌కు 6, అన్నా డి. ఎం. కె.కు 4 సీట్లు వున్నాయి. ఒకటి ఖాళీగా వుంది.

కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్, అన్నా డి. ఎం. కె.లు ఐక్యంగా పోటీచేసిన విషయం పాఠకులకు విదితమే.

350 గ్రామాల విద్యుదీకరణ

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ నుండి అప్పు పొంది వివిధ విద్యుదీకరణ పథకాల క్రింద 1975-76 లో 350 గ్రామాలకు విద్యుదీకరణ సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వం తలపెట్టిందని నేడు శాసనసభలో విద్యుత్‌శాఖామంత్రి శ్రీ జి. రాజారామ్ తెలియజేశారు.

గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలను కలిగించినపుడు వాటికి సమీపంలో వుండే హరిజనవాడలకు విద్యుత్ సౌకర్యాలను కలిగించటంలేదని శాసనసభలో కొందరు సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి జవాబుచెబుతూ 1974-75 లో 28 హరిజన వాడలకు విద్యుత్ సౌకర్యం కలిగించటానికి రు.33.19 లక్షలు ఖర్చుచేయటం జరిగిందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని తీరప్రాంత గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు కలిగించటానికి రు. 53.78 లక్షలు కేటాయించటం జరిగిందని మంత్రి తెలియజేశారు.

యం. టి. రాజు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు

కమ్యూనిస్టు సభ్యుల డిమాండ్‌పై ముఖ్యమంత్రి హామీ :

తారుమారుచేయకుండా రికార్డుల స్వాధీనానికి అంగీకారం

హైదరాబాదు, ఫిబ్రవరి 20

రాష్ట్ర మాజీ ఛీఫ్ సెక్రటరీ, ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడు అయిన శ్రీ యం. టి. రాజు, ఆయన కుటుంబ సభ్యులు జరిపిన ప్రభుత్వ భూముల దురాక్రమణపై కమ్యూనిస్టుసభ్యులు శ్రీయుతులు వి. శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ, శ్రీ వి రామశర్మ, మందపాటి నాగిరెడ్డి, వి. యల్లారెడ్డి, పి. సన్యాసిరావు ప్రవేశపెట్టిన అత్యవసరప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు శాసనసభలో సమాధానమిస్తూ, ఆ సమస్యపై పూర్తి పరిశీలన జరిపిస్తానని, రికార్డులన్నీ స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

శాసన సభ్యులతో ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేయ్యవలసిందని సభ్యులు కోరగా, ముఖ్యమంత్రి అందుకు అంగీకరించలేదు.

ఎం.టి. రాజు,ఆయన కుటుంబ సభ్యులు చట్ట విరుద్ధంగా ఆక్రమించిన భూముల రికార్డులన్నిటినీ స్వాధీనం చేసుకుంటామనీ, విశాఖపట్టణంలో చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రభుత్వ భూములను అమ్మినందుకు తీవ్ర చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లా జక్కురేపువద్ద ఎం. టి. రాజు ఆయన కుటుంబ సభ్యులు సుమారు 1000 ఎకరాల భూమిని ఉప్పు కొఠారులుగా మార్చివేశారని తమ అత్యవసర ప్రశ్నలో తెలిపారు.

ఉప్పుకొఠార్లుగా మార్పు

సెంట్రల్ ఎక్సైజ్ సాల్టు చట్టం క్రింద 1973 డిసెంబరు 31 వ తేదీవరకు ఎం. టి. రాజు ఆయన కుటుంబసభ్యులు, అసిస్టెంటు సాల్టు కమీషనర్ వద్ద నుండి 1974 సెప్టెంబరు, డిసెంబరు నెలల్లో జక్కురేపుకు సంబంధించిన [illegible] గ్రామంలో 1179.93 ఎకరాల భూమిలో ఉప్పు ఉత్పత్తి చెయ్యడానికి లైసెను సంపాదించినట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు తెలియజేశారని రెవెన్యూ మంత్రి శ్రీ పి నరసారెడ్డి సమాధానం చెప్పారు. ఆ లైసెన్సులను గాయత్రీ సాల్టు వర్క్స్, గౌరీ సాల్టు వర్క్స్ అనే పేర్లతో యిచ్చారనీ, ఆ లైసెన్సులను తర్వాత 1975 డిసెంబరు 31 వ తేదీవరకు పొడిగించారనీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టంలోని 7 వ సెక్షన్ క్రింద ప్రకటిత తేదీకి ముందు ఐదు సంవత్సరాలలోపు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి చెల్లదనీ, అట్లు మార్చిన భూములను, చట్టం ప్రకారం వ్యవసాయ భూములుగానే పరిగణించటం జరుగుతుందని చెప్పారు. చట్టంలోని పై నిబంధన ప్రకారం, వ్యవసాయభూములను ఉప్పుకొఠార్లుగా మార్చి, చట్టం నుండి మినహాయింపు పొందవలసిందిగా కోరడం ఏ భూస్వామికి సాధ్యంకాదని, అందుచేత, అట్టి భూస్వాములు ఆ విధంగా మార్చిన భూములను కూడా, చట్టం ప్రకారం తాము ప్రభుత్వానికి అప్పగించవలసిన ప్రకటనలో తెలియజేయాలని స్పష్టం చేశారు.

శ్రీకృష్ణ : భూసంస్కరణల చట్టం జాయింట్ సెలక్టు కమిటీ పరిశీలనలో వుండగా చట్టం నుండి తప్పించుకోడానికి గాను, ఎం. టి. రాజు తన చేలలో రెండు మూడు మాసాల క్రితం వేసిన పంటను తీసివేసి, ఆ భూములను ఉప్పు కొఠార్లుగా మార్పిచేశారు.

యం. టి. రాజు అరెస్టుకై డిమాండ్

అయితే మేం చేసిన కృషి ఫలితంగా అటువంటి మార్పులు చెల్లవని చట్టంలో ఒక నిబంధన చేర్చబడింది. ఎం. టి. రాజు భూములలోని పంట తీసివేయడం ద్వారా దేశంలో ఆహారోత్పత్తికి ఎంతో నష్టం కలిగించారు. అందుచేత ఆయనను దేశ రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చెయ్యవలసిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

నరసారెడ్డి : తనభూములు వ్యవసాయ భూములు కావనీ, అందుచేత తన భూములను భూసంస్కరణల చట్టంనుండి మినహాయించవలసిందిగా కోరుతూ రిట్ దరఖాస్తు పెట్టుకోగా, హైకోర్టుదానిని త్రోసిపుచ్చింది.

శ్రీకృష్ణ : ఎం.టి.రాజు రెవెన్యూబోర్డు సభ్యుడుగా వుండగా, ఆయన ఏడు జిల్లాల్లో స్వంత భూములు ఏర్పాటు చేసుకున్నారు. ఆయన జక్కురేపులో 1400 యకరాలు, కావలిలో 1800 ఎకరాలు, విశాఖ ఉక్కు ఫాక్టరీ ప్రాంతంలో 800 ఎకరాల భూమి సంపాదించారు. ఈ విషయాలపై 17 మంది శాసనసభ్యులు రాష్ట్రప్రభుత్వానికి మెమోరాండం సమర్పించారు. కేంద్ర నేర నిరోధక శాఖకు భారత ప్రభుత్వానికి కూడా యీ విషయాలన్నిటినీ తెలిపారు.

శ్రీ పి సన్యాసిరావు : కృత్రిమంగా కొరత సృష్టించే వారిపైన చర్య తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరికలు చేస్తోంది. శ్రీ ఎం టి రాజు 1000 ఎకరాలకు పైగా పంట భూములను ఉప్పు కొఠార్లుగా మార్చారు. అందువల్ల ఆయనమీద చర్య తీసుకోవాలి.

శ్రీ ఎం. ఓంకార్ (మా) : ఎం. టి.రాజు ఆ విధంగా వ్యవసాయ భూములను ఉప్పు కొఠారుగా మార్చినందువల్ల 11 లక్షల ధాన్యం నష్టపోయింది.

అందుచేత ఆయనను యిప్పటికైనా దేశ రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చెయ్యాలి.

నరసారెడ్డి : దేశరక్షణ నిబంధనల విషయం మేం పరిశీలిస్తాం.

సి.వి.కె. రావు (ఇం): ఎం టి రాజు వ్యవహారాలపై పూర్తి విచారణకు శాసన సభా కమిటీని నియమించాలి.

నరసారెడ్డి : అటువంటి పనులు జరిగి వున్నట్లైతే, వాటిని ప్రభుత్వ దృష్టికి తెస్తే, వాటిని మేం పరిశీలిస్తాం.

శ్రీకృష్ణ : శ్రీ యం. టి. రాజు జరిపిన భూముల ఆక్రమణల గురించి 1971 లోనే 16 మంది శాసన సభ్యులు ఒక మెమోరాండంలో తెలియజేశారు. మెమోరాండంలో తెలిపిన ఆరోపణల ప్రాతిపదికపై ప్రభుత్వం శాసనసభా కమిటీని ఏర్పాటు చేయాలి. ఇపుడు శ్రీ రాజు ఈ భూములన్నిటినీ రు. 1.4 కోట్లకు అమ్మ ప్రయత్నిస్తున్నారు. ఆయన చేసిన అక్రమాలపై ఆదాయపు పన్ను శాఖ కూడా విచారణ జరుపుతున్నది. ఈ తతంగమంతా శ్రీ రాజు రెవిన్యూబోర్డు అధికారులతో కుమ్మక్కై జరిపారు.

శ్రీ హరిరామ్ జోగయ్య (కాం): యివి వ్యవసాయ భూములు కావని రేపు ఆయన ల్యాండ్ ట్రిబ్యునల్స్ ముందు వాదిస్తారు. ట్రిబ్యునల్స్‌కు జ్యుడిషియల్ అధికారాలున్నాయి. ఇవి వ్యవసాయపు భూములు కావని మంత్రిగారు హామీ యిస్తున్నారు. అటువంటప్పుడు ప్రభుత్వం తన హామీని ఎలా నిలబెట్టుకుంటుంది.

శ్రీ నర్సారెడ్డి : ఇక్కడ మేము జమీందార్లెవరినీ రక్షించడానికి లేము

శ్రీ ఎ. శ్రీరాములు : వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా భూస్వాములు మార్చుతూవుంటే ప్రభుత్వం ప్రేక్షకునిగా వుండి నిస్సహాయంగా చూస్తుందా ?

ముఖ్యమంత్రి ఆయనకు వ్యతిరేకంగా

(మిగతా 2 వ పేజీలో)

ప్రపంచ
తెలుగు మహాసభల సహాయార్థం
తెలుగు సినీఆర్టిస్ట్స్
అసోసియేషన్
సమర్పించు
వినోద కదంబ కార్యక్రమాలు
నేడే విశాఖపట్నం
మున్సిపల్ స్టేడియంలో
సాయంత్రం 6-30 గంటలకు

కౌముది పిక్చర్స్
రామయ తండ్రి
ఈస్ట్మన్‌కలర్
నిర్మాత: యం. యస్. రెడ్డి దర్శకత్వం: బి. వి. ప్రసాద్
"అమ్మవుంటే లేనిదేదిలేనేలేదు
అమ్మలేక ఏమున్నా వున్నదికాదు"
- కన్నతల్లి హృదయాన్నికన్నులముందునిలిపే కమనీయచిత్రం



విశాలాంధ్ర

1975 ఫిబ్రవరి 21 శుక్రవారం

చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ రైతాంగంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

సుమారు 75 లక్షల రూపాయలు రైతాంగానికి బకాయిపడ్డ చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ యాజమాన్యం వైఖరికి, ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసన తెలుపుతూ చెరకు రైతాంగం ఫ్యాక్టరీ ఎదుట నిరాహారదీక్ష చేస్తున్నారు

చల్లపల్లి జమీందారు కుటుంబానికి చెందిన ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇప్పటికి చాలా కాలంగా రైతాంగానికి యివ్వవలసిన లక్షలాది రూపాయలను యివ్వకుండా అనేక యిబ్బందులకు గురిచేస్తూంది. 71.72 సీజనునాటి బకాయిలుకూడా యిప్పటికి ఇంకా పూర్తిగా చెల్లించలేదు. ఆ తరువాత ప్రతి సీజనులో బకాయిలు పెరుగుతూనే ఉన్నాయి.

రైతులు తోలే చెరకునకు ఎప్పటి కప్పుడు డబ్బు చెల్లించడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పి సీజను ప్రారంభించడానికి ప్రభుత్వంనుండి అనుమతి పొందిన మిల్లు మేనేజిమెంటు-తీరా యిప్పుడు తమకు బ్యాంకులు అప్పుఇవ్వడం లేదనో, ఇతర కారణాలనో చెప్పి రైతాంగానికి డబ్బుచెల్లించక పోవడంతో ఆఖరికి చెరకు కొట్టి ఫ్యాక్టరీకి తోలడానికికూడా చేతి డబ్బులేని దుస్థితిలో రైతాంగం అలమటిసున్నారు.

ఫ్యాక్టరీలో ఒక కోటి రూపాయల విలువచేసే పంచదార నిల్వ వుంది. అట్టి పరిస్థితుల్లో ఈ స్టాకు హామీపై బ్యాంకుల నుండి ఫ్యాక్టరీ యాజమాన్యం రుణం సంపాదించలేకపోవడానికి కారణం ఏమిటి? బ్యాంకులనుండి లోగడ తీసుకున్న రుణాలు చెల్లించక పోవడమే కారణమా? అయితే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? ఇప్పటికి 36 లక్షల విలువచేసే పంచదార అమ్మి రైతాంగానికి 12½ లక్షలు మాత్రమేయిచ్చి మిగిలినది ఫ్యాక్టరీ స్వంత ప్రయోగాలకు వాడుకుంటుంటే ప్రభుత్వం చూస్తూ పూరుకోవడంలో అర్థం ఏమిటి?

శిస్తులు బకాయిలు పడితే జప్తులు చేయడానికి పల్లెలమీద బండిలా సాగిపోయే ప్రభుత్వం, ఫ్యాక్టరీ యజమానులు రైతాంగానికి ఏళ్ళతరబడి బకాయిలు పెట్టినా ఎందుకు పట్టించుకోదు?

చెరకుకు రైతాంగానికి సరియైన ధర యిచ్చేటట్లు చేయడంలో గాని, వారి బకాయిలు చెల్లించేటట్లు చూడటంలో గాని ప్రభుత్వం ఎప్పుడూ ఫ్యాక్టరీ యజమానుల ప్రయోజనాలనే ప్రధానంగా ఎంచి కాకులనుకొట్టి గద్దలకు వేసే విధంగా రైతాంగంపట్ల వ్యవహరించుతూంది.

ఇట్టి నిర్లక్ష్య వైఖరికి స్వస్తిచెప్పి రాష్ట్రప్రభుత్వం ఇక ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా చల్లపల్లి పంచదార ఫ్యాక్టరీ రైతాంగానికి పూర్తి బకాయిలు చెల్లించే ఏర్పాటు చేస్తుందనీ అందుకు శాసనసభలోపల వెలుపల ప్రజా ప్రతినిధులు తగు వత్తిడి తీసుకువస్తారనీ ఆశించుతున్నాం.

---

200 పడకలతో ఆసుపత్రి నిర్మాణానికి యోచన

విజయనగరంలో మంత్రి ప్రకటన

విజయనగరం ఫిబ్రవరి 20

విజయనగరంలో 200 పడకలతో అధునాతన వసతులతో, సౌకర్యాలతో ఒక ఆసుపత్రి నిర్మించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదనీ, దానికి రు 21 లక్షల వ్యయం కాగలదనీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రసంగిస్తూ చెప్పారు.

స్థానిక మహారాజా ఆసుపత్రి సంక్షేమ కమిటీ ఆధ్వర్యాన యిక్కడ శ్రీ ఎస్. రాజేశ్వరరావు శ్రీమతి యస్. ఆర్ ఈశ్వరి అండ్ పార్టీవారిచే ఏర్పాటు చేయబడిన సంగీత కచేరికి మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ పై అంశం తెలియజేశారు.

ప్రస్తుతం వున్న మహారాజా ఆసుపత్రి పక్కనే సుమారు 100 ఎకరాల స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మింపబడుతుందని ఆయన చెప్పారు. ఆ ఆసుపత్రిలో కాన్సరు చికిత్సకు, ఇతర వ్యాధి చికిత్సకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడతాయని కూడా ఆయన తెలిపారు. సభకు జిల్లా కలెక్టరు శ్రీ జయభారతరెడ్డి అధ్యక్షత వహించారు.

లక్షలాది పేదప్రజలకు వైద్య సహాయం అందచెయ్యడంలో ఆసుపత్రి సంక్షేమ కమిటీ ముందుకువచ్చి ప్రభుత్వంతో చేయూత కలుపుతున్నందుకు మంత్రి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో కుటుంబ నియంత్రణ అవశ్యకతపై ప్రచారం చెయ్యవలసిందిగా మేధావులకు, సాంఘిక సంస్థలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రి సంక్షేమ కమిటీ కార్యదర్శి, ఛీఫ్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ యస్ ఆర్. రంగనాథన్ నివేదిక సమర్పించి కమిటీ కార్యక్రమాన్ని, ఆశయాలను వివరించారు. ఆయన రు. 60 వేల చెక్కు మంత్రికి అందచేశారు అది కాకుండా ఆసుపత్రికి రు. 30 వేల ఖరీదుచేసే పరికరాలను సమకూర్చినట్లు చెప్పారు.

శ్రీ ఎ. అప్పన్న ఎం ఎల్. ఎ. సంగీత సభాపతి శ్రీ యస్. రాజేశ్వరరావుకు శాలువ బహూకరించి సత్కరించారు. అంతకు ముందు శ్రీ డి. వై. సంపత్కుమార్ స్వాగతపత్రం సమర్పించారు.

సభాప్రారంభంలో ఎక్సకలెక్టరు కమిటీ చైర్మన్ శ్రీ జవహర్ పళితుంకు స్వాగతం చెప్పారు.

తర్వాత శ్రీ యస్. రాజేశ్వరరావు శ్రీమతి యస్. ఆర్ ఈశ్వరి అండ్ పార్టీ మూడు గంటలపాటు సంగీత కచేరి చేశారు. ప్రముఖ పేరొందిన ఆర్టిస్టులు శ్రీయుతులు వి. రామకృష్ణ మాధవపెద్ది రమేష్ శ్రీమతి బి. వసంత, శ్రీ ఎం. వి. ఎస్. మూర్తి పాల్గొన్నారు. (వి.వి.)

ఈ ఏడాది ఆరు రాష్ట్రాల్లో టి. వి. ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

ఈ ఏడాది కొత్తగా ఆరు రాష్ట్రాల్లో టి. వి. కేంద్రాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని, నేడు రాజ్యసభలో రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె గుజ్రాల్ తెలియజేశారు. ఆయన యింకా ఈ క్రింది విషయాలు తెలియజేశారు.

దక్షిణ మధ్య, పశ్చిమ భారతదేశంలోని రాష్ట్రాల్లో నూతనంగా టెలివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. వచ్చే ఏడు మద్రాసు కేంద్రం నుండి టి. వి. స్టేషన్ పనిచేయడం ప్రారంభిస్తుంది హైదరాబాద్ లో టి.వి. ఉపగ్రహ కేంద్రం ఈ ఏడాది ఆగస్టునుండే పనిచేయడం ప్రారంభించవచ్చును లక్నో నుండి ప్రసారం చేసే టి. వి. స్టేషన్ ఈఏడాది ఆఖరునుండి గాని, వచ్చే ఏడు ప్రారంభంనుండి గాని పని ప్రారంభించవచ్చునని, కలకత్తాలో ఈ ఏడాది టి. వి. ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తూ వున్నదని ఆయన అన్నారు.

లోక్ సభనుండి ప్రతిపక్షాలవాకౌట్

జామా మసీద్ ఘటనలపై న్యాయ విచారణకు ప్రభుత్వ తిరస్కృతికి నిరసనగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

జామా మసీద్ ఘటనలపై న్యాయ విచారణకు ప్రభుత్వం నిరాకరించడంతో మొత్తం ప్రతిపక్షాలన్నీ నేడు లోక్‌సభ నుండి వాకౌట్ చేశాయి.

ఈ అంశంపై 4 గంటలపాటు జరిగిన చర్చకు హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిచ్చారు. ఆ ప్రాంతంలో శాంతి యుత పరిస్థితులు పునరుద్ధరించబడిన తర్వాత తీసుకోవలసిన చర్యల గురించి అందర్ని సంప్రదిస్తామని హామీ ఇచ్చారు.

ఎన్నో కవ్వింపులు వచ్చినప్పటికీ పోలీసులు ఎంతో సహనం వహించారని హోంమంత్రి అన్న వెంటనే కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇషాక్ సంభాలీ లేచి "అమాయకుల్ని చంపిన పోలీసులమీద పొగడ్తలు కురిపిస్తున్నారు" అంటూ ఆగ్రహంతో అరిచారు.

కర్ఫ్యూను ధిక్కరించినపుడు అరెస్టు చేసినవారందరిని విడుదల చేస్తున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ఘటనల సందర్భంగా పత్రికలపై విధించిన సెన్సార్‌షిప్‌ను ఉపసంహరించామన్నారు

మరణించిన వారి బంధువులకు రు. 5000 నష్టపరిహారం, తీవ్రంగాగాయపడినవారికి రు. 1000 ఇస్తామన్నారు. ధ్వంసమయిన షాపుల యజమానులకు రుణాలిస్తామన్నారు.

అమాయకులపై అత్యాచారాలు సాగించిన పోలీసులను ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. మతతత్వ సంస్థలు హింసాకాండను రెచ్చగొట్టాయని కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు.

మైనారిటీలపట్ల ప్రభుత్వ అశ్రద్ధను నిరసిస్తూ శ్రీ జ్యోతిర్మయబాసు (మార్క్సిస్టు) చర్చను ప్రారంభించారు. సాదరి బజార్ ఘటనలు జరిగి 3 నెలలయినాసరే ఇంకా అధికార నివేదిక అందలేదన్నారు.

చర్చ అనంతరం న్యాయవిచారణకు హోంమంత్రి నిరాకరించడంతో కమ్యూనిస్టు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశారు. వారిని అనుసరించడానికి మిగతా పార్టీల వారు సన్నద్ధమవుతున్న సమయంలో సభను వాయిదా వేస్తున్నట్లు అధ్యక్షులు ప్రకటించారు.

జనసంఘ్, ముస్లింలీగ్‌ల తప్పట

జామా మసీదు కల్లోలాలకు జనసంఘ్ ముస్లింలీగ్‌లే కారణమని శ్రీ షఫీ ఖురేషీ (కాం) అన్నారు. మసీదు చేరువనున్న స్కూల్లో ఒక సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ఆ రెండు పార్టీల నాయకులు ప్రసంగించారన్నారు. ఇమామ్‌ను రాజకీయ పార్టీలు రెచ్చగొట్టి ఉండకపోతే ఈ ఘటనలు జరిగేవే కాదన్నారు. ఈ రెండు పార్టీలకు చెందిన పురుషులు, వారి పత్రికలు కలిసి నిరాధారమైన పుకార్లు పుట్టించి అగ్నికి ఆజ్యం పోశారన్నారు.

ఇమామ్‌ను బలపరుస్తూ శ్రీ వాజ్‌పాయ్ (జనసంఘ్) ప్రసంగించారు.

రాజ్యసభలో

రాజ్యసభలో ఈ అంశంపై రెండు గంటల చర్చ అనంతరం న్యాయవిచారణకు హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓంమెహతా నిరాకరించారు.

వక్ఫ్ బోర్డు, ఇమామ్‌ల వివాదంలో రాజీ కుదిర్చేందుకు మంత్రి శ్రీ షఫీ ఖురేషీని ప్రభుత్వం నియమించలేదన్నారు. వారే ప్రముఖులు యీ మధ్యవర్తిత్వానికి బోర్డునూ, ఇమామ్‌నూ ఒప్పించారన్నారు.

పోలీసుల అత్యాచారాలను విమర్శిస్తూ 18 ఏళ్ళ వయసుగల కాలేజి విద్యార్థిని పరీదా భవనంపై అంతస్తులో ఉన్నప్పుడు పోలీసు బుల్లెట్లు తగిలాయని శ్రీ మాథ్యూ కురియన్ (మార్క్సిస్టు) అన్నారు. రక్తసిక్తమైన ఆమె దుస్తులను సభలో చూపిస్తూ "పరీదా రక్తం న్యాయం కోసం అరుస్తోంది" అన్నారు.

"మార్కెట్ ప్రాంతంలో తాను గాయపడినట్లు పరీదా స్వయంగా యిచ్చిన ప్రకటన మా వద్ద ఉంది" అని మంత్రి మెహతా చెప్పారు. ప్రతిపక్షసభ్యులు దీన్ని నిరసిస్తూ ఆ మాటలు పోలీసులు చెప్పుతున్నారని. పరీదా గనక బతికి ఉంటే తీసుకురండి అని కొందరు ప్రతిపక్ష సభ్యులు సవాల్ చేశారు. ఆమె సజీవంగానే ఉందని మంత్రి చెప్పారు.

మంత్రివర్గ నిర్ణయం

జామామసీద్ ఘటనలపై ప్రస్తుతదశలో న్యాయ విచారణకు అంగీకరించరాదని కేంద్ర మంత్రివర్గం నేటి ఉదయం అత్యవసరంగా సమావేశమై నిర్ణయించింది.

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

కేంద్రమంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలపాటు పొడిగించాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

క్యాన్సర్ నిరోధిని విటమిన్-ఎ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

క్యాన్సర్ రాకుండా విటమిన్-ఎ సహాయపడుతుంది కాని దానిని మోతాదుకు మించి వాడినచో ప్రమాదకరమని "సైన్సు" అనే పత్రికలో ప్రచురించిన వ్యాసంలో వుంది.

నరోరా శిబిరంలో జె.పి.పై మోతాదుకు మించిన విమర్శ

ధారియా సమాధానం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

నరోరా కాంగ్రెస్ యితర శిబిరాల్లో జయప్రకాశ్ ఆందోళనపై మోతాదుకు మించిన దురదృష్టకరమయిన విమర్శ జరిగిందని కేంద్ర గృహ నిర్మాణశాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. కె సావంత్ విమర్శకు సమాధానమిచ్చారు.

తాను లోగడ చేసిన జయప్రకాశ్ అనుకూల, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రకటనను పునరుద్ఘాటిస్తున్నానని ఆయన తెలియజేశారు.

శ్రీ ధారియా చేసిన ప్రకటనపై శ్రీ సావంత్ నరోరా శిబిరం తీర్మానాలను గుర్తుచేయగా శ్రీ ధారియా పై సమాధానమిచ్చారు

నాకువచ్చే బెదిరింపు లేఖలకు చెత్త బుట్టలో మినహా మరెక్కడా స్థలం లభించదని స్పష్టం చేయదలచుకున్నానని శ్రీ ధారియా శ్రీ సావంత్‌కు తెలియజేశారు

జయప్రకాశ్ లేవనెత్తిన సమస్యలు అంత తేలిగ్గా త్రోసిపారవేయలేమని అలాగే కమ్యూనిస్టు ప్రమాదాన్ని కూడా చెప్పడం తన విద్యుక్తధర్మమనీ ఈ సమస్యలను దృష్టికి తేవడం ద్వారా జాతీయ బాధ్యతను నిర్వహించానని శ్రీ ధారియా చెప్పుకున్నారు.

కేరళ కాంగ్రెసు 18 అంశాల కార్యక్రమం

కె.పి.సి.సి అధ్యక్షుని వెల్లడి

ఎరణాకుళం (కేరళ), ఫిబ్రవరి 19

కేరళ ఐక్యసంఘటనలోని యితర పార్టీలతో సంప్రదించి, వచ్చే ఆరునెలలో అమలు జరిపేందుకు వీలుగా 18 అంశాల కార్యక్రమాన్ని కేరళ కాంగ్రెసు నాయకులు ఏర్పాటుచెయ్యబడిన 'నరోరా శిబిరం' వంటి శిబిరం తయారు చేసింది.

ఈ కార్యక్రమం యితర పార్టీలకు కూడా ఆమోద యోగ్యంగా వుండేట్లురూపొందించిన దృష్ట్యా, దానిని అమలు సరళతరం సాధ్యమేనని కె. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎ. కె ఆంటోనీ మూడురోజుల శిబిరం ఆఖరిరోజు సాయంత్రం యిక్కడ పత్రికల వారికి చెప్పారు.

[illegible] కున్న ఆ సభ భూములను భూములులేని కార్మికులకు పంపకం చెయ్యడం అత్యవసర సరుకుల పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచడం, చిన్న తరహా పరిశ్రమలకు తేలిక పద్ధతులపై రుణాలు యివ్వడం, జీడిపప్పు, కొబ్బరిపీచు బీడీ వగైరా పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగ భద్రత మరింతగా కలుగజెయ్యడం, గ్రామీణ పరిశ్రమల కార్యక్రమాన్ని తీవ్రతరంచెయ్యడం హరిజన వ్యవసాయదారులకు బ్యాంక రుణాలు లభింప చెయ్యడం, హరిజనులకు భూముల పంపిణీ. ఆ కార్యక్రమంలో సూచించినట్లు ఆయన తెలిపారు.

వచ్చే ఆరు మాసాల్లో మరో 10 వేల మంది సేవాదళ్ వాలంటీర్ల శిక్షణ యివ్వాలని శిబిరం నిర్ణయించింది. ఇప్పటికే 10 వేలమంది సేవాదళ్ వాలంటీర్లు వున్నారు.

యం. టి. రాజు

(1వ పేజీ తరువాయి)

ఎటువంటి చర్య తీసుకోవడానికి అవకాశముందో మేము పరిశీలించగలం

శ్రీ వంకా : రెండువందల పందేభూమిని ఆయన ఉప్పుకొటార్లుగా మార్చారు దీనిపై ప్రభుత్వం శాసనసభా కమిటీని ఏర్పాటు చేయడానికి ముందుకురాని పక్షంలో యిటువంటి చర్యలకు పూనుకోవడానికి యితరులకు కూడా ఆస్కారం ఏర్పడుతుంది

ముఖ్యమంత్రి : దీనిని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుంది. చట్టబద్ధంగా ఎటువంటి చర్యలు తీసుకోవడానికి అవకాశ ముందో పరిశీలిస్తుంది.

శ్రీ ఓంకార్ : తక్షణమే శాసన సభా కమిటీని ఏర్పాటు చేయాలి

శ్రీ సి. వి. కె రావు : సభ్యులకు చెడ్డ పేరురాకుండా శాసన సభా కమిటీని ఏర్పాటు చేయాలి.

ముఖ్యమంత్రి : ఆరోపణలను పూర్తిగా తెలుసుకోనిదే శాసనసభా కమిటీ ఏర్పాటును నేను ఏవిధంగా అంగీకరించగలను.

శ్రీకృష్ణ : ముఖ్యమంత్రి తన బాధ్యతను విస్మరించ కూడదు. లోగడ తన పదవిలోకలవారి పైళ్ళన్నిటికీ కూడ ఆయన రక్షకుడు

ముఖ్యమంత్రి : ఇలాంటి విషయం మా దృష్టికి తీసుకరండి. మేము చర్య తీసుకుంటాము విశాఖపట్నంలో సెను శ్రీ యం. టి. రాజు కొంత భూమిని పట్టా చేయించుకున్న విషయమై తగిన చర్య తీసుకుంటున్నాం. లక్షల రూపాయల విలువగల భూములను ఆయన తన బంధువుల పేర పట్టా చేసినట్లు చెప్పబడింది. ఆయనపై ఏమి చర్య తీసుకునేది అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు సభకుతెలియజేస్తాము

శ్రీకృష్ణ - ఈ లోపు రికార్డులలో మార్పులు జరుగుతాయి. భూసార పరిశీలన అధికారులతో తనకు అనుకూలంగా పనులు చేయించుకుంటున్నారు

ముఖ్యమంత్రి : రికార్డులు అన్నీ స్వాధీనం చేసుకుంటున్నాము

ధారియాచంద్రశేఖర్‌ల బహిష్కరణకు డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

జయప్రకాశ్ ఉద్యమానికి అనుకూలంగా మాట్లాడరని చెప్పబడుతున్న శ్రీ మోహన్ ధారియాను, మంత్రి మండలి నుంచి తొలగించాలని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా కేంద్ర కార్యదర్శి వర్గం ప్రధాని శ్రీమతి గాంధీకి విజ్ఞప్తి చేసింది.

శ్రీయుతులు మోహన్‌ధారియా, కృష్ణకాంత్, చంద్రశేఖర్‌లను వంటనే అడిగి వారిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించాలని కార్యదర్శి వర్గం ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ బారువాను కోరింది.

వార్తా పత్రికల్లో వచ్చినట్లు వారు నిజంగా జె పి. అనుకూల ధోరణి వహించి వుంటే వారిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించాలని కోరారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం భావాలలో విశ్వాసమున్న కాంగ్రెస్ నాయకులు ఫాసిస్టు శక్తులతో సంప్రదింపులు జరపవలసిందిగా ఎలా పిలుస్తున్నారో తమ కర్థంకావడం లేదని కార్యదర్శి వర్గం పత్రికా ప్రకటనలో స్పష్టీకరించింది. జయప్రకాశ్‌తో రాజీపడే సమస్యే వుండరాదన్నారు.

'కమ్యూనిస్టు బూచిని' చూపెడుతున్న పై ముగ్గురు నాయకుల చర్యలను ప్రకటనలో ఖండించారు భారతకమ్యూనిస్టుపార్టీజాతీయ ప్రయోజనాల రక్షణ కోసం పాటుపడిందని, జయప్రకాశ్‌నారాయణ్ నాయకత్వాన సాగుతున్న ఉద్యమానికి వ్యతిరేకంగా ఆ పార్టీ గొప్ప పాత్ర నిర్వర్తించిందని ప్రశంసించారు.

బీహారు ఉద్యమం ఆర్ ఎస్. ఎస్ జనసంఘ్ ఆనందమార్గ్‌ల అదుపులో ఉన్నదని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా కన్వీనర్ శ్రీ రంగరాజన్ కుమారమంగళం పత్రికా సమావేశంలో అన్నారు.

ఫాసిస్టు ఉద్యమ ప్రత్యక్ష ఫలితమే సమస్తిపూర్ బాంబు దాడి

రాజ్యసభలో భూపేష్‌గుప్తా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

జయప్రకాశ్ ఫాసిస్టు ఉద్యమం సృష్టించిన హింసాయుత వాతావరణం ప్రత్యక్ష ఫలితమే సమస్తిపూర్ బాంబు దాడి అని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో విమర్శించారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై చర్చలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రసంగం "వట్టికప్పగా" ఉందన్నారు. రైల్వే మంత్రి మిశ్రా ప్రాణాన్ని బలిగొన్న సమస్తిపూర్ బాంబు దాడి గురించి ప్రసంగంలో ప్రస్తావన లేక పోవడంపట్ల విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వ రంగాన్ని జాతీయరంగంగా" మార్చాలని ఈ మధ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ చేసిన ప్రకటనపట్లు ఆయన దుయ్యబట్టారు. ప్రైవేటురంగం పాల్గొనేందుకు ప్రభుత్వరంగంలో వీలుకల్పించడమంటే జాతీయకరణకు పీక్క పడుదుకోవడమేనన్నారు.

ఎప్పుడో సభకు అందించాల్సిన పారిశ్రామిక సంబంధాల బిల్లును యింకా జాప్యం చేస్తున్న కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డిని ఆయన తీవ్రంగా విమర్శించారు.

విమర్శించే హక్కు

అభివృద్ధి నిరోధకులు, యథాతథ వాదులపై కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న విమర్శను ఆయన సమర్థించారు. కాంగ్రెసు వ్యవహారాలలో కమ్యూనిస్టుపార్టీ జోక్యం చేసుకుంటోందన్న ఆరోపణను ప్రస్తావిస్తూ అధికార పార్టీలోని అభివృద్ధి నిరోధకుల్ని ఖండించే హక్కు మాకుంది. 'దాన్ని జోక్యంగా చూస్తారెందుకు?' అని భూపేష్ ప్రశ్నించారు.

దేశంలో హఠాత్తుగా మధ్యంతర ఎన్నికలు రావచ్చునన్న ఊహాగానాలను ఆయన ప్రస్తావించారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం మూలంగా వచ్చిన అసంతృప్తులను ఎన్నికలు పరిష్కారం కాబోవు ఒకవేళ ఎన్నికలు వస్తే గనక, ప్రగతిశీల శక్తులన్నీ అప్రమత్తతతో వ్యవహరిస్తే అభివృద్ధి నిరోధక శక్తుల్ని ఓడించగలం సిద్ధంగా మనం ఉంటాం అన్నారు. దేశం [illegible] మితవాద అభివృద్ధి నిరోధకుల ముప్పును ఎదుర్కొనడానికి మౌలికమైన ఆర్థిక మార్పులు అవసర మన్నారు.

అంతకుముందు రాష్ట్రపతి ప్రసంగాన్ని అభినందించే తీర్మానాన్ని శ్రీ ముల్కా గోవిందరెడ్డి (కాం) ప్రవేశపెట్టారు. శ్రీ జగదీష్ జోషి (కాం) బలపరిచారు

బీహారు ఉద్యమం దేశ రాజకీయవంధాన్ని మార్చివేసిందని శ్రీ చంద్రశేఖర్ (సోష) అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగానికి మొత్తం 400 సవరణలు ప్రతిపాదించబడ్డాయి. రేపు చర్చ కొనసాగుతుంది.

మార్కెట్ మాంద్యంవల్ల

గుంటూరు, ప్రకాశంజిల్లాలో జిన్నింగ్ మిల్లుల మూసివేత

5000 మంది కార్మికులకు నిరుద్యోగం

విజయవాడ, ఫిబ్రవరి 19

మార్కెట్‌లో మాంద్యంవల్ల గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని అనేక కాటన్ జిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయి 5000 మంది కార్మికులు నిరుద్యోగులు అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ పత్తి ఉత్పత్తిదార సంఘం కార్యదర్శి ఇన్నయ్య నేడిక్కడ ఈ విషయం తెలిపారు.

తాము బ్యాంకులనుండి తీసుకున్న అడ్వాన్సులను తిరిగి చెల్లించడంలో చిన్నతరహా పరిశ్రమలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

వాస్తవానికి జిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయి. కాని విద్యుత్ బోర్డు కనీస రేట్ టారిఫ్ నోటీసులు పంపుతోంది.

అందుచేత పత్తికార్పొరేషన్ వెంటనే మార్కెట్‌లో ప్రవేశించి నాడుగ పద్ధతిపై ఈ మిల్లులను పరిరక్షించాలని శ్రీ ఇన్నయ్య విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కార్మికులకు ఉపాధి కల్పించడం, రుణాలు, విద్యుత్ బిల్లులు చెల్లించడం సాధ్యపడుతుందన్నారు. రిజర్వుబ్యాంకు ముందుకువచ్చి రుణాలపై ఆంక్షలను సడలించి స్థానిక కొనుగోలుదార్లు మార్కెట్‌కు వెళ్ళగలిగేట్టు చేయాలి మార్కెట్‌లో ప్రతిష్టంభనను తొలగించాలి అన్నారు

విద్యుత్ సరఫరా లేనందున జౌళిమిల్లులు హదుగుసంత పత్తిని వినియోగించుకోలేదు కనుక పత్తి ఎగుమతికి ప్రభుత్వం అవకాశం యివ్వాలని ఆయన కోరారు.

గుంటూరు మహిళా పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థినుల సమ్మె విరమణ

గుంటూరు, ఫిబ్రవరి 19

గుంటూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అక్రమాలపై ఈనెల 28 లోగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీయిచ్చిన దృష్ట్యా విద్యార్థినులు సమ్మెను తాత్కాలికంగా విరమించారు.

విద్యార్థినుల యూనియన్ నాయకులు కుమారి కోటేశ్వరమ్మ, కుమారి ధనలక్ష్మిలు ఈరోజు జిల్లా కలెక్టరు శ్రీ చంద్రయ్యను కలుసుకున్నపుడు ఆయన వ్రాతపూర్వకంగా పై విధంగా హామీ యిచ్చారు. అదేవిధంగా విద్యాశాఖ డైరెక్టరు ఫోన్‌ద్వారా యూనియన్ నాయకులను సంప్రదించి ప్రిన్సిపాల్‌పై విచారణ జరుపుతామని హామీ యిచ్చారు మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి కూడా హామీ యిచ్చారు.

వీరందరి హామీ దృష్ట్యా సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నామని ఈనెల 28 లోగా విచారణ జరిపి ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకొనకపోతే తిరిగి సమ్మెను ప్రారంభిస్తామని విద్యార్థినుల యూనియన్ నాయకులు తెలిపారు.

ఉత్తమ చలన చిత్రంగా "శారద"

హైదరాబాద్, ఫిబ్రవరి 19

చలనచిత్రాల అవార్డుల రాష్ట్ర కమిటీ 1973వ సంవత్సరానికి "శారద"ను ఉత్తమ చిత్రంగా ఎంపిక చేసింది.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన గల కమిటీ నిర్ణయాలను ప్రభుత్వం ఆమోదించిందని నేడు శాసనసభలో సమాచారశాఖ మంత్రి శ్రీ ఎ. రంగారెడ్డి తెలిపారు.

ద్వితీయ ఉత్తమ చిత్రంగా "అందాల రాముడు" తృతీయ ఉత్తమ చిత్రంగా "సంసారం సాగరం"ను ఎంపిక చేశారు

సంసారం సాగరం చిత్రానికి ఉత్తమ కథ బహుమతి, అందాల రాముడుకు ద్వితీయ బహుమతి లభించాయి

సింగపూర్, ఫిబ్రవరి 19

మలక్కా జలసంధి నుండి పెద్ద పెద్ద టాంకర్ల రవాణాపై కొన్ని పరిమితులు విధించాలని తీరదేశాలైన సింగపూర్, మలేషియా ఇండోనేషియాలు నేడు [illegible].

పేదప్రజల రక్షణకు సంక్షేమ పథకాలు

శాసనసభలో పలువురి డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 21

పేదవర్గ ప్రజలను మధ్య దళారీల దోపిడీలనుండి రక్షించేందుకుగాను సంక్షేమ పథకాలను చేపట్టాలని పరపతి సౌకర్యం సంపాదించాలని నేటి శాసనసభలో పలువురు కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు కోరారు

బడ్జెట్‌పై సాధారణ చర్చలో పాల్గొంటూ పెరుగుతున్న ధరలవల్ల తీవ్ర ఆందోళనను ప్రకటించారు.

శ్రీ పల్లవరెడ్డి శ్రీ విద్యాసాగరరెడ్డి (యస్. టి. యస్.) ప్రభుత్వంలో అంతర్గత పక్షపాతం బంధుప్రీతి పెరిగిపోతున్నది. నాగార్జున సాగర కేంద్రం సదికోటు ఇటువున్నదని ఓట్ ఆన్ అకౌంట్ చెప్పారు. అదితెచ్చుకోలేకపోవడం సిగ్గుచేటు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఐదుకోట్లు ఒక్క డిపోజిట్‌కు కూడా చాలవు. సోషలిజం ప్రస్తావనేలేదు. ప్రజా ప్రతినిధులకే యీ ప్రభుత్వంమీద విశ్వాసం పోయే పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామీణ విద్యుదీకరణకు డబ్బు యిస్తామన్నప్పటికీ ప్రభుత్వం సెన్సార్ చేసి పుండకపోవడంతో డబ్బురాలేదు. తెలుగు మహాసభలపేరుతో సినిమా కళాకారుల ప్రదర్శనకు టిక్కెట్లను ప్రజల నెత్తిమీద బలవంతంగారుద్ది లక్షలు వసూలుచేయడం శోచనీయం.

యం. ఆర్. డీవ్ (కాం) : విశాఖపట్నం ఉక్కుకర్మాగారంలో జాప్యం ప్రజలలో అసంతృప్తిని కలిగిస్తుంది అది వెంటనే చేపట్టాలి. కింగ్‌జార్జి ఆస్పత్రికి తగిన భవనాలు నిర్మించాలి

సైపులాబేగ్ (కాం) : చిత్తూరు వెనుకబడిన ప్రాంతం. కొన్నిరిగ్గుకు అక్కడ శాశ్వతంగా వుంది నీటి సరఫరా కార్యక్రమాలను అమలు జరపాలి.

ఉ. కమదేవ (కాం): అధిక ధరలను అరికట్టకపోతే ప్రజలకు కాంగ్రెసు ప్రభుత్వంపై నమ్మకం పోతుంది. కాకినాడ రేవును అభివృద్ధిపరచాలి. ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పాలి

ఈశ్వరీబాయ్ (ఆర్.పి.ఐ): వెనుకబడిన తరగతులు, కులాలకు చెందిన అభ్యర్థులకు ఉద్యోగాలలో కేటాయించిన రిజర్వేషను అమలుపరచటంలేదు అగ్రవర్ణాల దాడులు విపరీతంగా పెరుగుతున్నాయి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం అన్నీ అబద్ధాలు చెపుతున్నది.

కె. నారాయణ (కాం): బలహీనవర్గాలపై మధ్యదళారీల దోపిడీలు అంతమొందించాలి. రాష్ట్రంలో 80శాతంపైగావున్న ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు యివ్వాలంటే రు. 44కోట్లు కావాలి అయితే రు. 1.50 కోట్లు కేటాయిస్తే అది ఎప్పటికి పూర్తవుతుంది. సారా కొట్లకు లైసెన్సులు గీత కార్మికులకు యివ్వాలి త్వరలో రామప్ప 24000 [illegible] యిచ్చి విజయపై కార్మికులను దోపిడీకి వదల కూడదు. సహకార సంస్థలో వాటిని నెలకొల్పాలి.

వి. శ్రీరామమూర్తి (పి.డి) ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. 100 సం ల్పాల నుండి వంశధార ప్రాజెక్టు అలాగే వుండిపోయింది. మంత్రులు తమ నియోజకవర్గాలకు పనులు చేయించుకుంటూ యితర ప్రాంతాలన్నింటిని నిర్లక్ష్యం చేయడం అన్యాయం.

యస్. వెంకటరత్నం : ప్రజలకుయివ్వవలసిన రుణాలు, కేంద్రానికి రాష్ట్ర బకాయిలు. ప్రస్తుత బడ్జెట్ లోటు మొత్తంతో పాటే రు. 1734 కోట్లు మేరకు రాష్ట్ర ప్రజలు అప్పులు పాలయ్యారు. అవి ఎలా తీరుతాయో తెలియదు. మన రాష్ట్రానికి కేంద్రంయిచ్చే వాటాలో అన్యాయం జరుగుతూంది అభివృద్ధి పథకాల చేపట్టాలంటే యింకా 60 కోట్లు అదనపు పన్నులు వేసే స్థితి ఏర్పడింది. యిది యిప్పుడు రెవిన్యూలో 36 శాతం అధికం.

రైతులకు పాస్ బుక్కుల బట్వాడాలో జాప్యం

రెవిన్యూమంత్రి సమాధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

రాష్ట్రంలో భూసంస్కరణల చట్టం అమలు జరుగుతున్నదృష్ట్యా భూస్వాముల భూముల విస్తీర్ణాన్ని గురించి తప్పుడు లెక్కలు రాయించేందుకు హడావుడిగా ప్రయత్నిస్తున్నందున రైతులకుపాస్‌బుక్కులు బట్వాడాచేసే పనిని ప్రభుత్వం కొంత జాప్యం చేస్తున్నదని రెవిన్యూ మంత్రి శ్రీ వరహారెడ్డి తెలిపారు.

నేటి శాసనసభలో శ్రీ డి. వెంకటేశం తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

భూముల విస్తీర్ణం వివరాలతో రాబోయే రైతు బ్యాంకు అప్పులు తెచ్చుకొనేందుకు ఒక సెక్యూరిటీగా కూడా వుండే విధంగా కొత్త ప్యాస్ బుక్కులు యివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది, 36 లక్షలకు పైగా పాస్ బుక్కులు కలెక్టర్లకు పంపగా, అందులో 17 లక్షలకు పైగా బుక్కులు రైతులకు పంపకం యిప్పటికే పూర్తి అయిందని మంత్రి తెలిపారు.

జాయింట్ పట్టాలను విడదీయటానికి సంబంధించి అనేక న్యాయ సంబంధమైన చిక్కులు, లోపాలు వున్నందున బుక్కులు పంపకంలో జాప్యం జరుగుతున్నదన్నారు. ఈ విషయంలో న్యాయ సంబంధమైన ధృవీకరణ పొందేందుకు, ఆమేరకు చట్టాన్ని సవరించాల్సి కూడా వుందని మంత్రి చెప్పారు.

ఇప్పుడు భూసంస్కరణల చట్టం అమలు జరుగుతున్న దృష్ట్యా భూస్వాములు తమ అసలు విస్తీర్ణాన్ని దాచివేయ దేవేందుకు ఆ పాస్ బుక్కులలో తప్పుడు లెక్కలు రాయించేందుకు కూడా హడావుడి పడుతున్నారు. ఈ దృష్ట్యా పాస్ బుక్కుల పంపకాన్ని ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని అన్నారు. రైతులకు ఎప్పట్లోగా యివ్వగలుగుతారో శ్రీ వెంకటేశం ప్రశ్నించగా, అలా తేదీ చెప్పటం సాధ్యం కాదని మంత్రి అన్నారు.

రు. 60 లక్షల వజ్రాల స్వాధీనం

కలకత్తా ఫిబ్రవరి 19

లాకర్ నుండి దొంగరవాణాకు సిద్ధంగా ఉన్న రు. 60 లక్షల విలువగల వజ్రాలను కస్టమ్స్ అధికార్లు నేటి రాత్రి యిక్కడ స్వాధీనం చేసుకున్నారు.

సెంట్రల్ కలకత్తాలో ఒక బోగస్ సంస్థకు చెందిన ఈ వజ్రాలను 7 గంటల పాటు జరిపిన అన్వేషణ అనంతరం పట్టుకోవడం జరిగింది నిన్న వీటిని సీల్‌చేసి నప్పటినుండి యజమాని ఆచూకీ దొరకడం లేదు

ఇంత విలువగల దొంగరవాణా సరుకు ఇంతవరకూ ఎన్నడూ స్వాధీనం కాలేదు.

సూయజ్ కాలువ మూతవల్ల నష్టం

1400 మిలియన్ పౌండ్లు

కైరో, ఫిబ్రవరి 19

1967 నుండి నేటి వరకూ సూయజ్ కాలువ మూతవల్ల ఈజిప్టు ప్రభుత్వానికి 1400 మిలియన్ల ఈజిప్టియన్ పౌండ్లు నష్టం వాటిల్లిందని, అంతేగాక కాలువ మరమ్మతులకు 120 మిలియన్ల పౌండ్లు ఖర్చు అయిందని, మార్చి నెలాఖరుకు కాలువలో నౌకలు ప్రయాణం చేయడానికి వీలవుతుందని నేడొక సూయజ్ కెనాల్ అధికారి తెలియజేశారు.

గవర్నర్ ప్రసంగం బహిష్కరణ

తమిళనాడు శాసనసభ ప్రతిపక్షపార్టీలచే

మద్రాసు ఫిబ్రవరి 20

తమిళనాడులోని అనావృష్టి ప్రాంతాల్లో ప్రారంభించిన సహాయ చర్యల విషయంలో అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ శ్రీ కె కె షా ప్రసంగాన్ని కమ్యూనిస్టుపార్టీ, తమిళనాడు ముస్లింలీగ్ సభ్యులతోపాటు ప్రధాన ప్రతిపక్షపార్టీ అన్నా డి. యం. కె వారు బహిష్కరించారు

అనంతపురంలో విద్యార్థుల సమ్మె

అనంతపురం, ఫిబ్రవరి 20

హోటల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలోని ఆర్ట్సు కాలేజీ, లా కాలేజి, ఐ. టి. ఐ., కో-ఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్, పొట్టిశ్రీరాములు హైస్కూలు, ఓరియంటల్ స్కూలు, గర్ల్స్ ఆఫ్ సర్వీస్ హైస్కూలు విద్యార్థులు ఈనెల 17 న. సమ్మె జరిపారు

వెల్ఫేర్ హాస్టలు విద్యార్థులగ్రాంటు 1 వ తేదీ క్రమము తప్పకుండా చెల్లించాలని కూడా విద్యార్థులు డిమాండు చేశారు.

విద్యార్థులు వూరేగింపుగావెళ్ళి కలెక్టర్ను ఆర్, డి. వో ను కలుసుకొన్నారు. విద్యార్థులు తలపెట్టిన యీ ఆందోళనా కార్యక్రమానికి విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీయుతులు శ్రీనివాసులు నాయుడు, హాజిబాద్, రంగారెడ్డి, మహమ్మద్ భాషా, దామోదరప్రసాద్ మొదలైన వారు నాయకత్వం వహించారు.

కరుణాకరన్ "విచ్ఛిన్నకర చర్యలు"

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

కేరళలో, యువజన, విద్యార్థి ఉద్యమాలను బలహీన పరచడానికి కేరళ హోం మంత్రి శ్రీ కరుణాకరన్ "విచ్ఛిన్న కర" ఎత్తుగడలను అవలంబిస్తున్నాడని, యువజన, విద్యార్థి కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులన్నింటిని ఉపసంహరించుకునే విధంగా ఆయనను ఆదేశించాలని నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షీ, విద్యార్థి కాంగ్రెస్ కన్వీనరు శ్రీ రంగరాజన్ కుమార మంగళం విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలు రానున్న ఈ కీలకమైన దశలో కాంగ్రెస్‌పార్టీని శ్రీ కరుణాకరన్ బలహీనపరుస్తున్నారని ఈ విధంగా ఆయన మార్క్సిస్టుపార్టీ పుంజుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నాడని వారు ఆరోపించారు.

1976 లో తెలుగు సినీ పరిశ్రమలో చాలా అన్యాయాలు జరుగుతాయి

దొరబాబు శతదినోత్సవ సభలో పద్మశ్రీ నాగేశ్వరరావు ప్రసంగం

“1976 లో తెలుగు సినిమా పరిశ్రమలో చాలా అన్యాయాలు జరుగుతాయి. జరగాలి. అలా జరిగితేనే ముందు ముందు బాగుపడడానికి మార్గం ఏర్పడుతుంది” అని పద్మశ్రీ నాగేశ్వరరావు 'దొరబాబు' చిత్ర శతదినోత్సవ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

'అమ్మాయిలూ జాగ్రత్త' చిత్రంలో సుధీర్, ప్రభ.

'దొరబాబు' చిత్రశత దినోత్సవం ఇటీవల మద్రాసులోని విజయా గార్డెన్స్‌లో వైభవోపేతంగా జరిగింది. సభకు పద్మశ్రీ శివాజీగణేశన్ అధ్యక్షత వహించారు. ఆయన అత్యవసరమైన పనులమీద వెళ్ళవలసి రావడంతో తన స్థానంలో సభా నిర్వహణ బాధ్యతను పద్మశ్రీ ఎన్. టి. రామారావుకు అప్పగించారు.

స్వాగత వచనా అనంతరం రచయిత గొల్లపూడి ప్రసంగిస్తూ 'దొరబాబు' కథా కథనాన్ని వివరించి ఈ కథ మన మధ్య బ్రతుకుతున్న వ్యక్తులను గురించి చెప్పే కథగా అభివర్ణించారు.

“నేటి సమాజంలో అన్యాయాన్ని ఎదిరించే తరం నేడు పెరుగుతూ వుంది. నిలదొక్కుకొనడానికి ప్రయత్నిస్తూవుంది అలాగే 'దొరబాబు' హీరో అన్యాయాన్ని ప్రశ్నించే హీరో” అని చెప్పారు. యువతరంలోని ఉత్సాహం, ఉద్రేకం నాగేశ్వరరావులో ప్రతిఫలించిందన్నారు.

భానుమతి ప్రసంగం

పిమ్మట పద్మశ్రీ భానుమతి ప్రసంగిస్తూ ఈ చిత్రం తన 'టేస్టుకు' సరిపడే చిత్రం కాకపోయినా ఇందులో నాగేశ్వరరావు చాలా కసిగా నటించారని చెప్పారు. “'దొరబాబు' డబ్బుకోసం తీశారు. డబ్బు వచ్చింది. నాగేశ్వరరావు నాకు నచ్చే చాలా చిత్రాలో చేశారు. వాటిని మరచిపోయి దొరబాబు బాగుందని నేను చెప్పలేను.

ఆయన ఏ పాత్రకైనా సమర్థుడు. ఆయన ఆరోగ్యంతో వుండాలి. గొప్ప పాత్రలు పోషించాలి, వారి కీర్తి ప్రతిష్టలు ఇనుమడించాలని కోరుతున్నాను.” అని అన్నారు.

పిమ్మట చిత్రానికి సంబంధించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, శ్రీమతి భానుమతి మెమెంటోలను అందజేశారు.

సత్యనారాయణ విమర్శ

గుమ్మడి ప్రసంగించిన అనంతరం నటుడు సత్యనారాయణ ప్రసంగిస్తూ చిత్రం నూరురోజులు నడిస్తే అందరూ ఒకచోట చేరి పండుగ చేసుకుంటున్నాం. చిత్రం ఫెయిలయితే ముఖాలుగూడా చూసుకోం. ఇక ముందు చిత్రం ఫెయిలయినపుడు అందరూ ఒకచోటచేరి ఇలా ఎందుకు జరిగింది? దీనికి కారణాలేమిటి? లోటు పాట్లేమిటి? అని ఆత్మవిమర్శన చేసుకోవడం మంచిది” అని చెప్పారు.

దాశరథి ప్రసంగం

దాశరథి ప్రసంగిస్తూ చిత్రాల్లో అసభ్యం అని ధోరణి విమర్శిస్తూ వుంటారని, అసహజత్వం అనేది రామాయణం భారత భాగవతాది గ్రంథాలలో సైతం వుందని అసహజత్వ ముంటేనే ప్రజలకు నచ్చుతుందనేది తన అభిప్రాయమని చెప్పారు

నాగేశ్వరరావు విసుర్లు

పిమ్మట ఈ చిత్రంలోని హీరో పద్మశ్రీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

“ఈ వందరోజులు అనేవి లెక్కకట్టి పోతున్నాయి. సుమారుగా చిత్రాలంటే నాలుగు వారాల్నుండి పదివారాల దాకా పోతాయి. పదివారాలదాకా పోతే, వందరోజులు చేయడం ఏమంత కష్టం కాదు. సుమారుగా డబ్బు మనచేతిలో వుంటే ఏ బొమ్మ గూడా [illegible] ఇంకా వుంటే ఇరవై అయిదు వారాలదాకా నడిపించవచ్చు - ఇంకా వుంటే సంవత్సరమైనా ఆడించవచ్చు. ఈ స్థితిలో సత్యనారాయణగారు చెప్పినట్లు జరగడం కష్టం. చిత్రాలు దెబ్బతింటే చర్చించుకోవడం ఉదాత్తమైన భావం. చిత్రం బాగా లేదంటే చాలా బాధగా వుంటుంది

ఆడలేనిదానికి మద్దెల ఓడన్నట్లు చిత్రం దెబ్బతింటే ఏవో మరో కారణాలు చెప్తుంటాం.

భానుమతిగారి హస్తమునుండి కొన్ని మొమెంటోలు నాకు అందించారు మేము ముగ్గురమే (ఎన్. టి. ఆర్, ఎ. ఎన్ ఆర్. భానుమతి) మిగిలిపోయిన తరువాత కూడా మేము ప్రతి ఒకరికి చిత్రాలు తీసి మాకందించారు

అధ్యక్షులు రామారావు తెలుగుదేశం గర్వించదగిన నటులు. ఈనాటికీ కృష్ణుడు, రాముడు పాత్రలకు రామారావే కావాలని దక్షిణ భారతమేగాదు, ఉత్తర భారతంకూడా వాంఛిస్తుంది.

శివాజీ నాకంటే చిన్నవాడైనా నటనలో నాకంటే చాలా పెద్దవాడని నేనంటున్నాను. అయన పాత్రకు ఇచ్చే “ఇంటర్ ప్రిటేషన్” చాలా గొప్పది అందుకే ఆయనంటే నాకు గొప్ప అడ్మిరేషన్.

ఈ నాడు 'విప్రనారాయణ' 'బాటసారి' లాంటి చిత్రాలు నిర్మించడానికి ధైర్యంచేసే వారు లేరు. ఆనాడు ఆమె 'మా కంపెనీకి డబ్బు రాకపోయినా పేరు వస్తుందిగదా' అని అన్నారు ఆ మాట అనగలిగిన వ్యక్తి భానుమతిగారు మాత్రమే

'దొరబాబు' చిత్రం అందర్నీ సంతృప్తి పరచలేదు. లోపాలు చాలానే వుంటాయి. నాకు హిందీ ఇంగ్లీషు చిత్రాలుచూసే అలవాటు లేదు. అందువల్ల నే కథ చెప్పినపుడు బాగానే వుందని ఒప్పేసుకున్నాను. దీనితో నాకు చాలా అన్యాయం జరిగిపోయింది

నిర్మాతలు ఈ బిడ్డను (ఈ చిత్రాన్ని) ఒక చెయ్యి. ఒక కాలు నరికారని అనుకుంటాను. ఈ చిత్రాన్ని నవంబరులో విడుదల చేయకూడదని నావాదం. ఈ చిత్రంలో ఇంకా ఒకటిరెండు సీన్లుతీయాలి. ఒకవేళ ఈ చిత్రమే దురదృష్టవశాత్తు నా ఆఖరి చిత్రమే గనుక అయివుంటే నేను బ్రతికివుండి చచ్చిన ట్టయ్యేది. ఇది నాకు ఒక్కడికే అన్యాయం చెయ్యడం గాదు. నిర్మాతలు వాళ్ళకు వాళ్ళు అన్యాయం చేసుకున్నారు. నేను హాయిగా బ్రతుకుతా. పరవాలేదు. నిర్మాతలు కనీసం పదిలక్షలు పోగొట్టుకున్నారని నా అభిప్రాయం ఇదే జనవరిలో చిత్రాన్ని పూర్తిగా తీసి రిలీజ్ చేస్తే మరో పది లక్షలు వాళ్ళకు వచ్చి వుండేది.

జైపూర్‌లో ఒకపాట చిత్రీకరణ సాగుతూ వుంది ఆ పాటలో మంజులగారిని పైకెత్తాలి. ఈ సీను ముందే అసిస్టెంట్లు రిహార్సల్సు వేసి చూపారు అప్పటికే నా ఆరోగ్యం బాగా లేదు. ఈ యాక్షన్ నాకు హార్ట్ ఎటాక్ వస్తుందని అనుకున్నాను 'నా చావు కంటే ఈ పాటే ముఖ్యమని అనుకుంటున్నారా?' అని అడిగాను. డైరెక్టరు చాలా బాధ పడ్డారని మువ్‌మెంట్ తగ్గిద్దామని అన్నారు. ఇంత జరిగిన తరువాత నేను చేయకపోతే [illegible] నాగేశ్వరరావు చేయలేకపోయాడను కుంటారు నేను చేశాను అందుకే ఆర్టిస్టు పందెపు కోడిలాంటివాడు. ప్రాణం పోయేదాకా పరాజయాన్ని అంగీకరించడు నా దృష్టినుండి ఈ చిత్రానికి చాలా అన్యాయం జరిగింది ఆర్టిస్టులకిచ్చే డబ్బు వాళ్ళ పాపులారిటీ కేగాని, వాళ్ళలోని కళా విలువకు మాత్రం గాదు దానిని ఎవరూ వెలకట్టలేరు.

ఆర్టిస్టులో చావుకు తెగించే పందెపు కోడిలాంటి లక్షణమే లేకపోతే 'విప్రనారాయణ' 'దేవదాసు' 'అనార్కలీ' 'లైలా మజ్ను' లాంటి చిత్రాలలో నేను బ్రతుకను.

నేను తొలుత ఈ చిత్ర పరిశ్రమకు వచ్చినప్పుడు యిది చాలా చండాలంగా వుండి. తర్వాత బాగుపడింది

పిమ్మట చెడింది మళ్ళీ బాగుపడింది. 1976 లో ఈ పరిశ్రమలో కొన్ని అన్యాయాలు జరుగుతాయి కొంతమంది తీవ్రంగా దెబ్బతింటారు. అప్పుడే రివల్యూషన్‌కి బాట వస్తుంది. ఈ జీడిపాకం బాంధవ్యం పోయింది. అప్పుడుగానీ ఈ పరిశ్రమ బాగుపడదు.

ఎన్. టి. ఆర్ ప్రసంగం

పిమ్మట సభాధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు ప్రసంగిస్తూ “యిది ప్రజాయుగం దీనిలో గట్టిగా వుంచేసే పనులు జరుగుతాయి. ఈ పరిశ్రమకు మోక్షం ఎప్పుడు, ఎందుకు నూటికి 20 చిత్రాలు మాత్రమే జయప్రదం అవుతున్నాయి? లోటు ఎవరిలో వుంది?” ఈ విషయాలన్నిటినీ మనం ఆత్మవిమర్శ చేసుకోవాలి. సోదరుడన్నట్లు ఇంకో ఇరవై, ముప్పై ఏండ్లు మేమెలాగూ వుంటాం. ఈ ఆత్మవిమర్శ జరిగి లోపాలను సవరించు కొన్నప్పుడే ఈ పరిశ్రమా బ్రతుకుతుంది - మనలను బ్రతికిస్తుంది” అని దీర్ఘ వ్యాఖ్యానాల మధ్య సభను ముగించారు.

సభికులకు స్వాగతం చెప్పిన చెరువు ఆంజనేయశాస్త్రి వందన సమర్పణతో సభ ముగిసింది

—శ్రీకాంత్

సినిమా

'భాగస్తులు' చిత్రంలో చంద్రమోహన్, సత్యనారాయణ, రాజబాబు

సీమ బద్ధ

అధికారంలో మరో మెట్టుపైకి ఎగబాకడం కోసం కార్మికుల మధ్య కలతలు తెచ్చి, ట్రేడ్ యూనియన్ ఐక్యతను ధ్వంసం చేసిన ఓ సేల్స్ మానేజర్ కథ యిది.

దేశం పారిశ్రామిక వంతం అవుతున్న కార్పొరేటుగుతున్న కంపెనీలు ఫ్యాక్టరీలలోని కార్మికుల ఆలోచనాధోరణిని వాస్తవంగా వివరంగా సుదీర్ఘంగా చిత్రించారు సత్యజిత్ రే, కాని చిత్రంలో ప్రధానమైన రెండువర్గాలలో కార్మికులమధ్య వివాదం. కలతలు, మేనేజిమెంట్ హింసాయుత పోకడలు జరిపించడం మొదలైన దృశ్యాలకు దాఖలుగా సమయం కేటాయించలేదు. మొదటి భాగంలో మన ముందుంచిన విశిష్టమైన పరిణతి, వివరణ కనిపించకపోవడం అభాసంగాన్ని కలిగిస్తుంది సత్యజిత్ రే ఏది మాట్లాడినా కొత్తగా చేయమన్న లోటు ఇదొకటి

సీమబద్ధ గురించి సినీ ప్రియులందరికీ తెలిసిందే గనుక, పెద్దగా చెప్పుకోవలసినది లేదు కానీ, గతవారం ఫిలిం సొసైటీవారు చూపేవరకు ఈ చిత్రం విజయవాడ రాకపోవడం మన ఖర్మ కాదూ!

— చాందినీ,

ఛలియా

ఫిబ్రవరి 21 విడుదల

నందా, నవీన్ నిశ్చల్, రాజేంద్రనాథ్, హెలెన్, జైరాజ్, శత్రుఘ్నసిన్హా, జయశ్రీ టి. ఆశాచంద్ర, సంజానా మున్నగు నటీనటులతో యునైటెడ్ మూవీ ఆర్ట్సు [illegible] హిందీ చిత్రం 'ఛలియా' శంకర్, సుమిత. అమర్ దర్శకుడు ముకుల్‌దత్ సంగీతం ఆర్. డి. బర్మన్, విడుదల నవరంగ్ మూవీస్ ద్వారా.

రఫ్తార్

రాజా నవ్వర్ సాహెబ్ దగ్గర పని చేస్తున్న మేనేజర్ విక్రమను రాణి ప్రేమిస్తే ఆమె నెత్తురుపోయి, అరక్షిత తగలబడే జీవలో బంధించి, రాణిని వశ పరచుకో జూసిన రాణి కథ వినోద్ ఖన్నా, మౌసమి ఛటర్జీ, [illegible], మదన్‌పూరి, అర్జున, రంజీత మున్నగు వారు నటించిన యీ చిత్రానికి దర్శకుడు దినేశ్ రమణేష్, సంగీతం సోనిక్ ఓమీ ఎస్. ఎస్. ఫిలింస్ ద్వారా ఈనెలలోనే విడుదల

“ఆంధ్రప్రదేశ్‌కు తరలి రావాలన్న అభిమతం”

“చదువు – సంస్కారం” గోష్టిలో ప్రముఖ సినీకళాకారుల వెల్లడి

తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు రావాలనటంలో ఎవరికీ విముఖత లేదని, అందరికీ రావాలనే వుందని, 'చదువు-సంస్కారం' చిత్రం విడుదల సందర్భంగా విజయవాడలో జరిగిన గోష్టిలో మాట్లాడుతూ ప్రముఖ సినీకళాకారులు తమ అభిమతం వెల్లడించారు.

తారకరామా వారు ఏర్పాటు చేసిన యీ కార్యక్రమానికి తెలుగు మహోన్నత [illegible] వినోద, సదుద్దేశ్య చిత్రాలను నిర్మించిన సినీకళాకారులు కూడా పాల్గొనటంతో చిత్ర పరిశ్రమకు సంబంధించిన అనేకవిషయాలు చర్చనీయాంశాలు అయ్యాయి.

ముందుగా తారకరామా తరపున శ్రీ సీతారామయ్య స్వాగతం చెప్పారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు 'చదువు-సంస్కారం' యూనిట్‌ను, ఇతర కళాకారులను పరిచయం చేశారు.

'చదువు - సంస్కారం' చిత్రంపై శ్రీయుతులు రెంటాల గోపాలకృష్ణయ్య, పింజమూరి లక్ష్మి, మూనె వెంకటేశ్వరరావు, ఇనటూరి సరోజినీ మాట్లాడుతూ ప్రజలకు విజ్ఞాన దాయకమైన మంచి సమస్యను చిత్రీకరించారని నిర్మాతను అభినందిస్తూ, వివిధ పాత్రలలో రాజశ్రీ కృతకృత్యు లయ్యారన్నారు.

నేటి సినిమాలపై జరిగిన చర్చలో విద్యార్థులు ఎం జ్యోత్స్న, లీలాధర్, కమలాకరరావు ఎస్. జయశ్రీ, వి. వెంకటేశ్వరరావు పాల్గొని సినిమాలలో అసభ్య, అవాస్తవ అనవసర సన్నివేశాలు నేటి యువతరాన్ని ప్రక్కదారి పట్టిస్తున్నాయన్నారు ప్రేక్షకుల అభిరుచిని చిత్రాలు మంచివైపు మళ్ళించాలన్నారు

శ్రీ వీరాజీ తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ తరలిరావాల్సిన అవసరంపై వేసిన ప్రశ్నకు శ్రీయుతులు పి. ఎస్. రావు మాట్లాడుతూ ముందు ఇప్పుడున్న పాత స్టూడియోను నిలబెట్టుకోలేకపోవడం వల్ల విచారం వ్యక్తం చేశారు. శ్రీ పి. నాగభూషణం మాట్లాడుతూ అంతా గట్టిపట్టు పడితే రాగలం అన్నారు.

శ్రీయుతులు గుమ్మడి, సత్యనారాయణ ప్రేక్షకుల అభిరుచినిబట్టే చిత్రాలు నిర్మింపబడతాయని, వెదుకు చూడటం దాన్ని నేర్పు కోమని కాదని అన్నారు. పలువురి సహకారముంటే చిత్ర పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ రావడం పెద్దపనికాదన్నారు.

శ్రీమతి జమున చదువు-సంస్కారం లాంటి ఉత్తమ చిత్రాలు నిర్మించిన నిర్మాత శ్రీ రాఘవ అభినందనీయులన్నారు.

ఇంకా రమేష్‌నాయుడు, రంగనాథ్, గిరిబాబు కూడా మాట్లాడారు.

రేడియో

శనివారం ఫిబ్రవరి 22

శక 1896 ఫా. ఫాల్గుణ 3

హైద్రాబాద్ - (ఎ)

655.4 మీ. (7140 కిలోసై)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని వేంకటేశ్వర స్తుతి; 7.15 సంగీత శిక్షణ (వి. మండి); 7.30 చిత్రసీమ - మానవుడు దానవుడు మర్మయోగి, పవిత్రహృదయాలు; 7.45 సంగీత సుధ - సేతురామన్, పొన్నుస్వామి : నాదస్వరం; 8.20 అమృత వల్లి సుందరం; 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు; 1.10 చిత్రసీమ - దేవుడు చేసిన మనుషులు, రైతుకుటుంబం, [illegible]; 1.30 అమృత వల్లి సుందరం; 2.10 లలిత సంగీతం - వెంకట గోపాలం, మోహనరాజు, సావిత్రి - బృందగానం; 5.30 లలిత సంగీతం (వి. మండి); 8.00 మీరు కోరిన పాటలు; 9.15 నాటిక; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే); 11.10 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

6.00 వందేమాతరం; - [illegible]; 6.05 భక్తిరంజని - దేశభక్తి గేయం, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, అన్నమాచార్య కీర్తనలు; 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు); 7.30 వార్తావ్యాఖ్య పి పుల్లయ్య; 7.45 'చంగ్రలి' నాటక పద్యాలు, పాటలు; 8.30 పాలవెల్లి - చిన్న పిల్లల కార్యక్రమం; 11.45 చిత్ర తరంగిణి - అభిమానవంతులు, అందరూ దొంగలే, అల్లూరి సీతారామరాజు, అమ్మ మనసు; 12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు (హై. రిలే) 1.40 లలిత సంగీతం; 1.30 కర్నాటక; 2.10 శ్రీ. తిరుమలాచార్యులు - వీణ; 5.30 హై. రిలే; 6.20 లలిత సంగీతం - ఎ. వి. ప్రసాద్; 8.00 యువవాణి. 8.30 లలిత సంగీతం - ఎ. వి. ప్రసాద్; 9.15 [illegible] నాటిక: రచన: పి ఎస్. నారాయణ (హైద్రా) 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం, బుద్ధదేవదాస్‌గుప్త; 11.00 ప్రసార సమాప్తి

ఇంకో బిడ్డ కావాలనుకొనే ముందు
ఆలోచించండి



జీవితంలో అడుగుపెడుతున్న బాబుకు అన్ని సదుపాయాలు కలుగజేయండి. బాబుకు మీరు యివ్వదలచుకునేవన్నీ అందేలా చూడండి. కాని, యింతలోనే మరో బిడ్డ కలిగితే అవన్నీ సాధ్యం కాకపోవచ్చు. అలా జరక్కుండా చూడలేరా? ప్రపంచమంతటా లక్షలాది దంపతులు సరిగ్గా అదే చేస్తున్నారు. అన్ని విధాలా సంసిద్ధులయేవరకు, మరో బిడ్డ కలుగకుండా జాగ్రత్త వేసుకొంటున్నారు. మీరు కూడా నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. పురుషులు ఉపయోగించే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంతాన నిరోధక రబ్బరు తొడుగు యిది. కుటుంబ నియంత్రణలో నిరోధ్ ఎంతో సురక్షితమైన, సుఖవంతమైన, సాధనం—తరతరాలుగా విశ్వాసపాత్రమైనది. అందువల్ల, మీరుకూడా నిరోధ్‌ను ఉపయోగించకూడదూ?

అన్నిచోట్ల 25 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమౌతున్నాయి. ప్రభుత్వ సహాయంద్వారా దీని ధర తక్కువగా వుంచబడింది.



ఇంకో బిడ్డ కావాలనుకొనేవరకూ.

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సుఖమైన సంతాన నిరోధక తొడుగు.

చిల్లర కొట్లు, కిరాణా దుకాణాలు, మందుల షాపులు, కిళ్లీ కొట్లు. ఈ అన్నిచోట్ల నిరోధ్ లభ్యమవుతుంది.

davp 74/451

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. భవన రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 50-D4-74-75 తేది 12-2-75

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు ఎమ్‌ఎమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. భవన రహదార్ల శాఖ, కాకినాడ వారిచే సీలు వేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్, పి. డబ్ల్యు. డి. లో నమోదు చేయబడి, పనిచేయుటకు సుదహరించబడిన, తరగతికి చెందిన కంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల వద్దనుండి కోరబడుచున్నవి టెండర్లు ది 21-3-75 తేదీ సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున 3-30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము: టెండరుతో బాటు డిమాండు డ్రాఫ్టు లేక చలాను ద్వారా	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు ముందు బ్యాంకు గ్యారంటీ	ధరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కట్టవలసినది	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో	పని పూర్తి చేయు కాలము	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1.	నరసపూర్-అశ్వారావుపేట రోడ్డు కి మీ 0 నుండి 22 వరకు బి. టి రిన్యూవల్ కోట్ వేయుట	రూ 3,500/-	రూ 2,400/-	భీమవరం	రూ. పై. 52–13	6 మాసములు	మూడవ తరగతి మరియు అప్పై తరగతి కంట్రాక్టర్లు
2.	భీమవరం - ఏలూరుపాడు రోడు కి. మీ. 4 నుండి 18 వరకు బి. టి రిన్యూవల్ కోట్ వేయుట	4,200/-	2,800/-	భీమవరం	92–13	6 మాసములు	మూడవ తరగతి మరియు అప్పై తరగతి కంట్రాక్టర్లు

2 టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది. 10-3-75 వరకు తీసుకొనబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో "852 పి. డబ్ల్యు. డి. రెమిటెన్సెస్ III అదర్ రెమిటెన్సెస్" అనుకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు ఖాతాకు జమచేసి, చలాను, రిజిస్ట్రేషన్ లాంటి ధృవపత్రముల నకలుతో కూడా పంపవలెను. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుగాని పై సుదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిపేర జమకట్ట బడవలసినవి ఆమోదించబడును.

4. టెండరు పత్రముల కొరకు దరఖాస్తు ది. 10-3-75 తేదీలోగా పంపవలెను ది. 14-3-75 నుండి 18-3-75 వరకు ఆఫీసు పనిచేయు దినములలో 10-30 నిమిషములనుండి సాయంత్రము 5 గంటలవరకు, సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. భవన రహదార్ల శాఖ, కాకినాడవారి ఆఫీసులో టెండరు పత్రములు లభ్యమగును. టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరువారు అప్లికేషన్‌తోబాటు 25 సెం. మీ × 40 సెం. మీ. సైజు కాకీ కవరుపై, సరియగు స్టాంపులు అంటించి చిరునామా వ్రాసి జతపరచినచో పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణముచేతనైనను చేరకపోయినను, ఆలస్యమైనను, సూపరింటెండింగు ఇంజనీరువారు బాధ్యత వహించరు. సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణమునైనను తెలుపు నవసరము లేకయే, ఏ టెండరునైనను తిరస్కరించు అధికారము పొందియున్నారు.

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రములకొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు - పి డబ్ల్యు. డి.
భవన, రహదార్ల శాఖ, కాకినాడ.

No. 240 Advt/ d. 17-2-75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
టి. బి. పి. హెచ్. యల్. సి. సర్కిల్, అనంతపూర్

టెండరు నోటీసు నెం. 593 M తేదీ. 4-2-75

ఈ క్రింద తెలియజేయబడిన పనులకు ఒక్కొక్క పనికి ఎదురుగా చూపబడిన కేటగిరీలకు సంబంధించిన రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుండి (జి. ఓ. యం. యస్. నెం. 1077/ 10-7-1967 ప్రకారం తీసుకుని ఉండాలి.) అంచనా పద్ధతిలో విడివిడిగా సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. టి. బి. పి. హెచ్. యల్. సి. సర్కిల్, అనంతపూర్ వారిచే 20-3-75 సాయంత్రం 3-00 గంటల వరకు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	పని పేరు	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1.	2	3	4	5	6	7	8	9
	పులివెందుల బ్రాంచి కెనాల్ స్కీము							
1.	ఎంపేర కటవకు కి మీ. 0/0 నుండి 1.20 కి. మీ. వరకు త్రవ్వకము మరియు లైనింగ్ చేయుట.	రూ. 11 400/-	రూ 62/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. హెచ్. యల్. సి. (లోకల్) డివిజన్, అనంతపూర్	5-3-75	10-3-75 నుండి 15-3-75	11 నెలలు	క్లాసు I & II
2.	ఎంపేర కట్ 1.20 కి. మీ. నుండి 2.00 కి. మీ. వరకు త్రవ్వకము మరియు లైనింగ్ చేయుట	10 800/-	52/-	డిటో	5-3-75	10-3-75 నుండి 15-3-75	18 నెలలు	క్లాసు I & II
3.	ఎంపేర కట్ కి. మీ. 2 0 నుండి 4.3 కి. మీ. వరకు త్రవ్వకము మరియు లైనింగ్ చేయుట	14,550/-	51/-	డిటో	5-3-75	10-3-75 నుండి 15-3-75	18 నెలలు	క్లాసు I & II
4.	ఎంపేరకట్ కి. మీ. 4.3 నుండి 5.20 కి. మీ వరకు త్రవ్వకము మరియు లైనింగ్ చేయుట	12 500/-	51/-	డిటో	5-3-75	10-3-75 నుండి 15-3-75	18 నెలలు	క్లాసు I & II

2. టెండర్లు 20-3-75 సాయంత్రం గం. 3.15 కు తెరువబడును అప్పుడు టెండరుదార్లు లేక వారి ఏజెంట్లు హాజరు కావచ్చును.

3. టెండరు నిర్ణీత ఫారములోనే ఉండాలి నిర్ణీత టెండరు ఫారములకొరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. టి. బి. పి. హెచ్. యల్. సి. సర్కిల్ అనంతపూర్ వారి కార్యాలయమునుండి పైన తెలియజేయబడిన కాలంలో పొందవచ్చును.

4. టెండరు షెడ్యూళ్ళకొరకు పెట్టుకొను దరఖాస్తుకు టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద "యం. రెమిటెన్సెస్. 852. పి.డబ్లు డి క్యాష్ రెమిటెన్సెస్" హెడ్‌కు జమకట్టిన చలాను లేక కాలం నెంబరు 5 లో తెలియజేయబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్టు తీసి జతపరచి పంపాలి

5. ఎట్టి పరిస్థితిలోను టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి యివ్వబడదు.

6. టెండరుదారు ప్రత్యేకించి తాను దరఖాస్తులో కోరినట్లయితే టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవచ్చు. అట్లు పోస్టుద్వారా కావలసినవారు టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకు అదనంగా రు. 4 00 (నాలుగు రూపాయలు మాత్రం) కలిపి చెల్లించాలి. టెండరు షెడ్యూళ్ళు పోయిన లేదా పోస్టులో ఆలస్యం అయిన ఈ క్రింద సంతకందారు బాధ్యులుకారు.

7. పైన తెలిపిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ను "రెమిట్యాన్సెస్ డిపాజిట్స్" హెడ్‌కు జమకట్టి చలాను టెండర్లకు జతపరచి పంపాలి. టెండరుదారు పైన కాలం నెంబరు 5 లో తెలిపిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.డబ్లు డి. వారి పేర డిమాండ్ డ్రాఫ్టు తీసికూడ జతపరచవచ్చును.

8. టెండరుదార్లు ఇన్‌కంటాక్స్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ జతపరచి పంపాలి. అట్లు పంపనిచో టెండర్లు నిరాకరించ బడును.

9. ఎట్టి కారణము తెలుపకనే టెండర్లు పాక్షికంగా గాని లేదా పూర్తిగా గాని నిరాకరించు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు గలదు.

10 అభిలాషగల టెండరుదార్లు జి. ఓ. యం. యస్. నెం 1077 తేదీ. 10-7-67 ప్రకారం కాంట్రాక్టర్‌గా రిజిష్టరైనట్లు పత్రము దాఖలు చేయాలి.

(సం) ఎ. యం. కె. లోడి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి హెచ్. యల్. సి., సర్కిల్,
అనంతపూర్.

No. 213/Advt/75 Dt. 13-2-75

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

సాగర్‌కు 74-75 లో రు. 198.89 కోట్లు ఖర్చు

డిప్యూటీ మంత్రి శ్రీ కె.ఎన్. సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు. 312.47 కోట్లు ఖర్చవుతుందని ప్రస్తుత అంచనాలని 1974-75 లో రు. 198.89 కోట్లు ఖర్చుచేయబడుతుందని వ్యవసాయ, నీటిపారుదల డిప్యూటీమంత్రి శ్రీ కె. యన్. సింగ్ నేడు రాజ్యసభలో వ్రాతపూర్వక సమాధాన మిచ్చారు.

ఖర్చుల పెరుగుదల, నిధుల కొరతవల్ల ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందని ఆయన పేర్కొన్నారు ఏమైనా ఐదవ ప్రణాళికాంతానికి దాదాపుగా ప్రాజెక్టు పూర్తి కావచ్చని ఆయన తెలిపారు.

డామ్ మీద పనిపూర్తయింది. కుడికాల్వ 81 కి. మీ. ఎడమ కాల్వ 115 కి. మీ. పని కూడా పూర్తయింది నీరు కూడా విడుదల చేయబడింది. మిగతా లెవెల్ పనిజరుగుతూ వుందని మంత్రి తెలిపారు.

వ్యవసాయ కమిషన్ నివేదిక

జాతీయ వ్యవసాయ కమిషన్ తన తుది నివేదికను జూన్ 30 నాటికి సమర్పిస్తుందని మంత్రి తెలిపారు. కమిషన్ ఇప్పటికి 21 తాత్కాలిక నివేదిక లిచ్చిందని, మరో రెండు సిద్ధంగా వున్నాయని తెలిపారు.

చలన చిత్రోత్సవం ద్వారా రాబడి

ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంద్వారా రు. 39 లక్షలు రాగా, రు. 11.50 లక్షలు ఖర్చయినట్లు అంచనా వేయబడిందని నేడు లోక్‌సభలో సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ధర్మవీర్‌సిన్హా తెలిపారు.

భారతీయ చిత్రాల ఎగుమతిద్వారా ఇప్పటికి రు. 763,000 వ్యాపారం జరిగినట్లు తెలిపారు. మరో 30 లక్షల మేరకు సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు.

అరుణాచల్ ప్రదేశ్‌లో రోడ్లపై పౌరుల ప్రవేశం

చైనా యుద్ధం సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లో రోడ్లపై పౌరుల ప్రవేశాన్ని నిరోధించినటు వచ్చిన ఫిర్యాదుపై విచారణ జరుపుతామని నేడు లోక్‌సభలో శ్రీ ఎ. పి. గొమాంగ్‌కు ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. శుకా హామీ యిచ్చారు.

ఇంగ్లీషు నుండి హిందీ, హిందీ నుండి అస్సామీ లిపులను మీడియంగా మార్పుచేయటంవల్ల ఏర్పడిన ఇబ్బందులను [illegible] చేశారు. విద్యాశాఖ నూతన విధానం ఆ ఇబ్బందులను పరిష్కరించ గలదని మంత్రి సమాధానమిచ్చారు.

కొండప్రాంతాల అభివృద్ధికి నిధులు

కొండప్రాంతాల, గిరిజనప్రాంతాల అభివృద్ధికి ఐదవప్రణాళికలో నిధులు కేటాయింపును పరిశీలిస్తున్నట్లు అవసరమేనని, కేంద్రం ఇప్పటికి రు 500 కోట్లు సహాయం చేసిందని, ఆ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం చేయ గలిగింది చేస్తుందని శ్రీ శుకా తెలిపారు.

గూఢచారి ఏజెంట్లు

జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వంనుండి తనకు అందిన సమాచారంమేరకు గూఢచారి ఏజెంట్లుగా అనుమానించబడిన ఐదుగురిని ఇటీవల అరెస్టు చేయబడినట్లు హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు లోక్‌సభలో వ్రాతపూర్వక సమాధాన మిచ్చారు.

అణు పరికరాలు

భారత్‌కు అణు పరికరాలు పంపే విషయమై ఎగుమతి లైసెన్సు కెనడా అధికారయుతంగా రద్దు చేసిందని ప్రధాని నేడు లోక్‌సభలో తెలిపారు.

భారత్ శాంతి యుత అణు ప్రయోగం నిర్వహిస్తున్నదృష్ట్యా కెనడా ఈ చర్యతీసుకున్నట్లు, మరో దేశంనుండి పరికరాల సేకరణకు ఏర్పాటు జరిగాయని ప్రధాని చెప్పారు.

చంద్రమండల రహస్యాల అన్వేషణ

సోవియట్ యూనియన్, అమెరికా బృందాలు సేకరించి తెచ్చిన చంద్రశిలల నమూనాలను అధ్యయనం చేయటం ద్వారా చంద్రమండల రహస్యాల అన్వేషణలో భారత్ పాల్గొంటున్నదని ప్రధాని నేడు లోక్‌సభలో వ్రాతపూర్వక సమాధాన మిచ్చారు.

మార్చి 15 లోగా ఎన్నికల జాబితాలు

లోక్‌సభలో శ్రీ గోఖలే వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికల జాబితాలను సవరించి మార్చి 15 వ తేదీనాటికి ప్రచురించాలని ఎన్నికల కమిషన్ కోరింది.

ఈ విషయాన్ని న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు లోక్‌సభలో వ్రాతపూర్వకంగా ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ తెలియజేశారు.

19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించి పార్లమెంటు, శాసనసభ నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ పూర్తయింది. రాజస్థాన్, పంజాబ్, బీహార్, పశ్చిమబెంగాల్, జమ్మూ కాశ్మీర్, ఢిల్లీలకు సంబంధించి పునర్విభజన కార్యక్రమం కొనసాగుతున్నది.

మరో ప్రశ్నకు న్యాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీమతి సరోజిని మహిషి సమాధానమిస్తూ గుజరాత్ ఎన్నికల జాబితాను సవరించి జనవరి 6 వ తేదీన ప్రకటించటం జరిగిందన్నారు. అయితే ఆ రాష్ట్రంలో పరిస్థితి దృష్ట్యా ప్రస్తుతం ఎన్నికలు జరపటం సాధ్యంకాదని శ్రీమతి మహిషి తెలిపారు.

పత్రికా స్వేచ్ఛపై రాజ్యసభలో తీవ్ర వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

దేశంలో పత్రికా స్వేచ్ఛపై, దుర్వినియోగం చేస్తున్న కొన్ని పత్రికలపై రాజ్యసభలో నేడు తీవ్ర వాగ్యుద్ధం జరిగింది.

హిందుస్థాన్ టైమ్స్ సంపాదకుడు వర్గీస్‌ను తొలగించాలని బిర్లాకు మంత్రి ఎవ్వరూ సలహాయివ్వలేదంటూ ప్రభుత్వం ప్రకటన చేయాలని శ్రీ అద్వానీ (జన) కోరారు. ప్రెస్ కౌన్సిల్ గడువును 1975 డిసెంబర్ 31 వరకూ పొడిగించే బిల్లుపై చర్చలో ఆయన పాల్గొన్నారు. పత్రికా స్వేచ్ఛకు మొనగాడుగావించాలనుకుంటున్న అద్వానీ సొంత పార్టీ పత్రికలలోనే ఆ స్వేచ్ఛను హరింపజేస్తున్నారని శ్రీ హెచ్. డి. మాలవీయ (కాం) అన్నారు. "వాళ్ళు రాసేవాటిల్ని ఏ దేశంలో నూ సహించరు. పచ్చిబూతులు, నిందా ప్రవాదం రాస్తున్నారు. "మదర్ లాండ్" "ఆర్గనైజర్"లలో కూడున్న రోగిష్టి మనసులే అలాటి రాతలు రాయ గలరు" అన్నారు.

ప్రెస్ కౌన్సిల్‌కు నూతన యంత్రాంగం ఏర్పడేందుకు సమగ్ర బిల్లు త్వరలో తేనున్నామని సమాచార ప్రసార మంత్రి గుజ్రాల్ చెప్పారు.

ప్రెస్ కౌన్సిల్‌కు మరిన్ని అధికారాలు

ప్రెస్ కౌన్సిల్‌కు మరిన్ని అధికారా లివ్వాలని శ్రీ కె. ఆనంద్ (కమ్యూనిస్టు) డిమాండ్ చేశారు. 55.5 శాతం పత్రికలను గుత్త పెట్టుబడిదార్లే కంట్రోలు చేస్తున్నారు. 90 శాతం సర్క్యులేషన్‌ను ఈ పత్రికలే ఆక్రమిస్తున్నాయి. అయినా పత్రికా స్వేచ్ఛను రక్షించడానికి గత 27 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఏమీ చెయ్యలేకపోయింది. ఆకాశవాణి అంతా నిరంకుశ పెత్తందార్ల రాజ్యమయింది కార్మికవర్గ అభిప్రాయాలతో దానికి ప్రమేయంలేదు అని శ్రీ ఆనంద్ విమర్శించారు.

జనసంఘ్ పత్రికలను విమర్శిస్తూ శ్రీ మాలవీయ ఇంకా యిలా అన్నారు: "ప్రధానమంత్రి రెండు చేతులా డబ్బు చేసుకుంటున్నారని ఆ డబ్బును విదేశీ బాంకులలో దాస్తోందని మదర్ లాండ్ రాస్తోంది ఎలాంటి ఆధారాలూ [illegible] లేకుండా ఒక ప్రభుత్వాధినేతపై చేయబడిన ఆరోపణ ఇదే. ఎల్. ఎన్. మిశ్రా హత్యలో ప్రధాని హస్తం ఉందని జనసంఘ్ పత్రికలు ప్రచారం చేయటం నైచ్యం, అల్పత్వం. హత్యకు ముందే హత్యచేసుకోవాలని మిశ్రా కోరుకున్నట్లు రాసేంతవరకూ ఆ పత్రికలు వెళ్ళాయి" అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల ప్రదర్శన

శ్రీశైలం, ఫిబ్రవరి 18

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల యస్. యం. ఆర్. కార్మికుల కోర్కెలను గుర్తించవలసిందిగా నినాదాలు ఇస్తూ ఈనెల 17 వ తేదీన బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. ఊరేగింపుకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ స్వామిరెడ్డి శ్రీ మురళి నాయకత్వం వహించారు.

ఊరేగింపు అనంతరం శ్రీ సింగయ్య అధ్యక్షతన సభ జరిగింది. స్వామిరెడ్డి, మురళి సభలో ప్రసంగించారు. ఊరేగింపులోను, ప్రదర్శనలోను ప్రాజెక్టు చుట్టుపక్కల ప్రాంతాల కార్మికులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

సమస్తిపూర్ బాంబు పేలుడు ఆచూకీ

సమస్తిపూర్, ఫిబ్రవరి 18

జనవరి 2 వ తేదీ సమస్తిపూర్ బాంబు పేలుడుపై దారాలు అందుకున్న సి. బి. ఐ. సంస్థ ప్రధాన అనుమానితుడిని పట్టి, అతనిద్వారా ముఖ్యమైన ఆచూకీలను తెలుసుకోగలిగినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రధాన అనుమానితుడిని మాంఘీర్ జిల్లాలో గత వారంలో అరెస్టుచేసి ఇక్కడకు తెచ్చారు.

ఈ వ్యక్తిని ఇంకా ప్రశ్నించేందుకు నిర్బంధంలోనే వుంచారు.

గిరిజన కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 19

గిరిజన కోఆపరేటివ్ అభివృద్ధి కార్పొరేషన్‌లో రు 22 లక్షలవరకు దుర్వినియోగం చేయబడిందని సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడు శాసనసభలో తెలియజేశారు.

దీనిపై చర్య తీసుకోవటం జరిగిందని శ్రీ చీకటి పరుశురామనాయుడు శ్రీ పి. శ్రీరామమూర్తి సావధాన తీర్మానాలకు సమాధానమిస్తూ శ్రీ భాట్టంఅన్నారు.

1957-58 లో ప్రారంభమైన కార్పొరేషన్‌లో 1974 నాటికి రు. 58.58 లక్షల మేరకు లోటు వున్నట్లు తేలిందన్నారు.

ప్రతివస్తువుకు సంబంధించి అనుమతించబడిన లోటును నిర్ణయించిన తర్వాత యింకా రు 16.01 కోట్ల లోటు వున్నట్లు కోఆపరేటివ్ సొసైటీల రిజిష్ట్రార్ నిర్ణయించారు. దీనికితోడు మరో రు. 6.16 కోట్లు దుర్వినియోగం చేసినట్లు లెక్కతేల్చారు.

171 మంది ఉద్యోగులను సస్పెన్షన్‌లో వుంచి క్రమశిక్షణా చర్యలను తీసుకోవటం ప్రారంభించబడిందని మంత్రి అన్నారు.

ఇంతవరకు 48 కేసులు తేలాయి, ఇద్దరిపై కేసులు రద్దుచేసి వారిని తిరిగి నియమించటం జరిగింది, మిగిలిన 46మందిని [illegible] చేశారు. వివిధ డిపార్టుమెంటుల నుండి వచ్చిన తాత్కాలిక మంది ఉద్యోగుల కేసులపై అవసరమైన చర్యలుతీసుకునేందుకు ఆ శాఖాధిపతులకు నివేదించటం జరిగింది.

అనుమతించరాని లోటుకు కారణమైన 42 మంది నుండి రు. 68 వేల మేరకు తిరిగి వసూలు చేసేందుకు చర్యలు తీసుకొన్నాం.

మిగిలిన రు. 15.45 లక్షలకు సంబంధించి బాధ్యతలను నిర్ణయించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని మంత్రి అన్నారు.

కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీకి విదేశీ పెట్టుబడి

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించ తలపెట్టిన నాగార్జున ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ విదేశీ పెట్టుబడి సహకారాన్ని కోరనుందని పరిశ్రమల మంత్రి శ్రీ జనిరెడ్డి తెలిపారు.

యస్. శ్రీనివాసులురెడ్డి సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ప్రాజెక్టుకు అవసరమైన విదేశీమారకద్రవ్యాన్ని బ్రిటన్ విదేశాల అభివృద్ధి మంత్రిత్వశాఖనుండి పొందవచ్చునని కంపెనీ భావిస్తున్నదని, బ్రిటన్ ప్రభుత్వం కూడా దీనికి అనుకూలంగా వున్నదని చెప్పారు.

కంపెనీ స్థలం నిర్ణయం చేసిన తర్వాత స్వాధీనానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కంపెనీ నీటి సరఫరా పథకం పరిశీలనలో వున్నది. నీటి సరఫరా పథకానికి యల్ ఐ సి. నుండి డబ్బు పొందాలని కూడ ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

ఫారాలు నింపడంలో ఇబ్బందులు!

రోశయ్య ఆవేదన!!

హైదరాబాద్, ఫిబ్రవరి 19

భూముల వివరాల ప్రకటన గడువు పొడిగింపు విషయంపై శాసనమండలిలో వాయిదా తీర్మానం గూర్చి చర్చ జరుగుతున్న సమయంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ కె రోశయ్య ప్రసంగిస్తూ వాస్తవంగా ఆలోచిస్తే భూకామందులందరినుండి భూముల వివరాలు వచ్చేటట్లు చూడటానికి గడువు పొడుగించాలని కోరారు.

భూకామందులు ఎదుర్కొంటున్న ఇబ్బందులగూర్చి ఆయన వివరిస్తూ ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్ తనకున్న ఆస్తి వివరాలను ప్రకటించడానికి ఫారం నింపడం తెలియక గత కొన్ని రోజులుగా అనేకులు హైకోర్టు లాయర్లతో సంప్రదించారు. ఆయన 1970లో కూడ తన భూము వివరాలను ప్రకటించినవారేనని శ్రీ రోశయ్య తెలియచేస్తూ ఫారాలు చాలా క్లిష్టంగావున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

తానుకూడ స్వయంగా ఆ ఫారాలను నింపలేకపోతున్నట్లు చెప్పారు. గడువు పొడిగిస్తే భూములు మిగలకుండా పోయే ప్రమాదమున్నందున గడువు పొడిగించరాదన్న కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు వైపు తిరిగి మీరు రైతుసంఘం నాయకులు. ఫారాలు నింపడంలో తోడ్పడాలి అని కోరారు.

ఫారాలు నింపడంలో తప్పనిసరిగా తోడ్పడగలము. మా కార్యకర్తలు తోడ్పడ గలరు. కాని మీరనే భూకామందులు ఫారాలు నింపడం తెలియక ఇబ్బంది పడటంలేదు ఇట్టానుండి భూములను ఎలా తప్పించాలనే ఇబ్బందిలో వున్నారని శ్రీ వై. వి. కృష్ణారావు జవాబిచ్చారు.

మందుల ధరల జాబితా పద్ధతి రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

మందులకు ధరల జాబితావేసే పద్ధతిని పెట్రోలియం రసాయనాల శాఖ రద్దు చేసినట్లు తెలుస్తుంది.

ఇకనుండి మందు లేబుల్‌పైనే ధర వుంటుంది. ఇంతవరకు ధరలు పెరిగినప్పుడల్లా ఉత్పత్తిదార్లు జాబితా ముద్రణ చేసేవారు. ఆ ఎక్కువ ధరనే వినియోగదారు చెల్లించాల్సి ఉండేది. మంచి ధర వచ్చినపుడు లాభాలు చేసుకోవడానికి రిటైల్ వ్యాపారులు మందులను నిల్వ చేసేవారు.

కొత్త పద్ధతివల్ల చిల్లర వ్యాపారి నిల్వ ఉంచి అమ్మకపోవచ్చు. రెండు ధరల గందరగోళం ఇంకపై ఉండకపోవచ్చు, అధిక లాభార్జన కొంతవరకు తగ్గవచ్చు.

కంట్రాక్టర్ల కాపలాదారుగా ఎక్సైజ్ డిపార్టుమెంటు

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పోతిన సన్యాసిరావు విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 19

రాష్ట్రంలో ఎక్సైజ్ డిపార్టుమెంటు కల్లుగీత కార్మికుల ప్రయోజనాలను కాపాడక పోగా, సారాయి కంట్రాక్టర్ల ఇంటిచాటు కాపలా కాస్తున్నదని కమ్యూనిస్టుసభ్యులు శ్రీ పోతిన సన్యాసిరావు నేడు శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటూ విమర్శించారు.

ఎక్సైజ్ డిపార్టుమెంటు లంచాలు తింటూ, కంట్రాక్టర్లతో చేతులు కలిపి ప్రజలపై దాడులు చేస్తున్నారని అన్నారు. విశాఖజిల్లా పాయకరావుపేట రేంజిలో గత సంవత్సరం 1116 చెట్లకు లైసెన్సు పొందిన కంట్రాక్టరు యీ సంవత్సరం మూడు చెట్లనే తీసుకొని, గీత కార్మికుల కడుపు కొట్టాడని చెప్పారు. ఇదే కంట్రాక్టరుకు సారాయి దుకాణాలుకూడా వున్నందున ఎక్సైజ్ అధికారులతో లాలూచీ అయి, ఆ ప్రాంతమంతటా దొంగ సారాయి అమ్ముతున్నాడని చెప్పారు, ఈ విషయమై ఒక మెమొరాండంను కూడా శ్రీ సన్యాసిరావు సభాధ్యక్షునిద్వారా మంత్రికి సమర్పించారు.

చౌక డిపోలు; అవినీతి

చౌకడిపోల ఏర్పాటు ప్రచారానికి పనికి వచ్చేదిగా వుందిగాని, వాస్తవంలో ప్రజలకు పెద్దగా వుపయోగపడటంలేదు. ఒక్కొక్క దుకాణానికి ఇస్తున్న [illegible] దుకాణదారులు ఇచ్చిన చోటనే అమ్ముకుంటున్నారు.

విశాఖపట్నంలోని కణితి గ్రామంలో దుకాణదారు 300 కార్డులు ప్రజలకు ఇవ్వకుండా అవినీతికి పాల్పడితే, మాజీ తహశీల్దారు అతని లైసెన్సు రద్దు చేశారు. కానీ కొత్త తహశీల్దారు మళ్ళీ అతనికే లైసెన్సు ఇచ్చారని శ్రీ సన్యాసిరావు విమర్శించారు.

నవ్వులాటగా తయారైన ఉక్కు ఫ్యాక్టరీ వ్యవహారం

ఉక్కుఫ్యాక్టరీ విషయం నవ్వులాటగా తయారైంది రాష్ట్రప్రభుత్వం గోదావరి జలాల మళ్లింపు, విద్యుచ్ఛక్తిసౌకర్యాలను కల్పించకుండా నీటికికూడా కేంద్రంపై ఆధారపడినంతకాలం కేంద్రం జాప్యం చేస్తూనే పోతుందని హెచ్చరించారు.

శ్రీమతి సుంగకామాక్షమ్మ (కాం) కొల్లేరు ప్రాంత రైతులను శిస్తునుండి మినహాయించాలి.

శ్రీ సలాపుద్దీన్ ఒవైసీ (మజ్లిస్) జంట నగరాలలో మంచినీటి వసతులు మెరుగుపర్చటానికి ప్రభుత్వం చర్యతీసుకోవాలి.

పార్లమెంటరీ విధానంలో మౌలిక మార్పులుండబోవు

— ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ప్రభుత్వ పార్లమెంటరీ విధానంలో మౌలికమైన మార్పులేమీ ఉండబోవని ప్రధాని శ్రీమతిగాంధీ అన్నారు.

అయితే ఈ పరిధిలోపలే లైసెన్సు విధానంలో మార్పులు చేయవచ్చునని "ఎకనమిక్ టైమ్స్" కిచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తెలిపారు.

"ఎద్దడులు, నిబంధనలను సూక్ష్మీకరించేందుకు వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం ఉత్పత్తి పెంచేందుకుండే ప్రతిబంధకాలు, అడ్డంకులను తొలగించేందుకు యత్నిస్తున్నాం" మౌలిక విధానంమాత్రం అలాగే ఉంటుంది. సమస్యలు పరిస్థితులనన్న పద్ధతులు మారవచ్చును" అన్నారు.

సహకారం లేదు

ప్రస్తుత ఆర్థిక సమస్యలు చేపట్టడంలో ప్రభుత్వానికి పారిశ్రామిక రంగంనుండి తగిన సహకారం లేదని ఒక ప్రశ్నకు ప్రధాని సమాధానమిచ్చారు. ధనికులు వినియోగించే భోగ్యవస్తువులు, ఉత్పత్తులను తయారు చేసేందుకే పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే వాటివల్ల ఎక్కువ లాభాలు త్వరగా గడించవచ్చు. అత్యవసరవస్తువులను నిర్లక్ష్యం చేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలకు ఇంత విస్తృత అవకాశాన్ని మేం ఇస్తున్నపుడు వారు ప్రభుత్వంపై గొణగటం ఎందుకో అర్థంకావటంలేదు అన్నారు.

దేశంలో తగిన ఉత్పత్తి లేకపోవటం, అవకతవక పంపకంవల్ల ఆర్థిక అసమానతలున్నాయని చెప్పారు.

వజీరే ఆజం అంటే ఏమిటి?

కొచ్చిన్, ఫిబ్రవరి 19

వజీరే ఆజం అనే పదానికి షేక్ అబ్దుల్లా, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవకాంత్ బారువాలు వేరు వేరు అర్థాలు చెప్పుతున్నారు.

ప్రధానమంత్రిని ఉర్దూలో వజీరే ఆజం అంటారని అబ్దుల్లా చెప్పన్నారు ప్రధాన మంత్రి ముఖ్యమంత్రి అనే పదాలు ఏకంగా ప్రయోగం చేసేటప్పుడు వాస్తవంగా తేడా ఏమీ లేదని వివరించారు.

వజీరే ఆజం అంటే కాశ్మీర్ అధికార భాష ఉర్దూలో ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె బారువా చెప్పారు. అందువల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు.

టీచర్లకు యు. జి. సి. గ్రేడులు

కేంద్ర విద్యామంత్రి హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ గ్రాంట్లను అమలుపరచటానికి రాష్ట్రాలు అంగీకరిస్తే ఐదవపంచవర్ష ప్రణాళికాంతం వరకు రాష్ట్రాలకు ఆర్థిక సహాయమిచ్చే విషయాన్ని పరిశీలించేందుకు కేంద్రం సంసిద్ధంగా వుంది.

పంజాబ్, చండీఘర్‌లకు చెందిన కాలేజి టీచర్ల ప్రతినిధులకు కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరల్ హసన్ ఈ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీయుతులు వి. యస్. తివారి, యస్. కె. శర్మ, ఎ. కె. సి. కె. ఉప్పల్‌గల ఈ ప్రతినిధివర్గం శ్రీ హసన్‌ను కలుసుకుని, యు. జి. సి. గ్రేడ్లను తక్షణమే అమలు జరిపేట్లు చూడవలసిందిగా విజ్ఞప్తి చేసింది ఈ విషయాన్ని చర్చించేందుకు రాష్ట్ర విద్యామంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయవలసిందిగా ఈ ప్రతినిధివర్గం కోరింది.

ఇదిలావుండగా యు జి సి. గ్రేడ్లను అమలుపరచే విషయాన్ని పరిశీలించేందుకు అకడమిక్ కౌన్సిల్ సమావేశమవుతున్న యూనివర్శిటీ సీనేటింగ్‌హాల్‌వద్ద ఢిల్లీ యూనివర్శిటీకిచెందిన కొందరు టీచర్లు నేడు ధర్నా జరిపారు.

యస్. యం. బెనర్జీ డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన రెండు వాయిదాల డి. ఎ. బకాయిల చెల్లింపుకు యూనియన్లతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ నేడు లోక్‌సభలో డిమాండ్ చేశారు.

మూడవ వేతన సంఘం సిఫారసుల ప్రకారం జీవన వ్యయం సూచి 272 పాయింట్లకు చేరిన వెంటనే వేతనస్కేళ్ళను పునర్వ్యవస్థీకరించవలసి వుందని అన్నారు. ఈ విషయంపై ఆర్థికమంత్రి వెంటనే ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

సి. బి. ఐ. ఇన్‌స్పెక్టర్‌కు సంబంధం లేదు

దినుమలై పెన్నుల కుంభకోణం విచారణతో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ఢిల్లీ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సి. బి. ఐ. ఇన్‌స్పెక్టర్ శ్రీ డి రామనాథన్ పుదుచేరి దినుమలై పెన్నుల కుంభకోణం కేసు విచారణలో పాల్గొనటంలేదని హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ మొహిసిన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఏ కేసు విచారణలోకూడా శ్రీ రామనాథన్‌కు సంబంధం లేదన్నారు. రోడ్డు ప్రమాదం మృతికి సంబంధించి ఎటువంటి అనుమానం రానందున సి. బి. ఐ. విచారణకు ఉత్తర్వు చేయలేదన్నారు.

బీహార్ శాసనసభ రెండుసార్లు వాయిదా

పాట్నా, ఫిబ్రవరి 19

బీహార్ శాసనసభలో నేడు తీవ్రమైన గందరగోళం ఏర్పడటంతో సభను స్పీకర్ రెండు సార్లు వాయిదా వేశారు. సమస్తిపూర్ బాంబు ప్రేలుడుపై ప్రత్యేక చర్చకు అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన రూలింగును మార్చుకోవాలని ప్రతిపక్షాలు చేసిన డిమాండును స్పీకరు తిరస్కరించటంతో సభలో గందరగోళం ఏర్పడింది.

మొదట అర్ధగంటసేపు, తరువాత 10 నిమిషాలసేపు సభను వాయిదా వేశారు.

ఆశ్చర్యకరమైన చర్యలు

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఈ కాలంలో కొన్ని చర్యలు తీసుకుంటానని, అవి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తగలవని అన్నారు. గత సంవత్సర కాలంగా తీవ్రమైన సంక్షోభంలో ముఖ్యమంత్రిగా కొనసాగడం తన దురదృష్టమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడటానికి కృషి చేయవలసిందిగా సభ్యులకు ముఖ్యంగా కాంగ్రెస్ సభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

జూట్ సమ్మెవల్ల రోజుకు ఒక కోటి రూపాయల నష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

జూట్ కార్మికుల సమ్మెవల్ల రోజుకు ఒకకోటి రూపాయల నష్టం వస్తున్నదని నేడు రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో ఈ సమ్మె [illegible] నుండి జరుగుతున్న విషయం పాఠకులకు తెలిసిందే.

మిగులు భూముల వివరాలు తెలియజేయటంలో జాప్యం

నర్సాపురం, ఫిబ్రవరి 19

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో నర్సాపురం, భీమవరం తాలూకాలకు సంబంధించిన "ల్యాండ్ సీలింగు ట్రిబ్యునల్" ఆఫీసు ఏర్పాటు చేయబడింది 1971 జనవరి 24 వ తేదీ నాటికి 10 యకరాలకు పైబడిన భూములుగల కుటుంబాలవారు తమ భూముల వివరాలను నిర్దిష్టమైన ఫారాలపై వ్రాసి ఈ ఆఫీసులో దాఖలు చేయాలి.

1975 ఫిబ్రవరి 28 వ తేదీలోగా ఈ వివరాలను అందజేయవలసి వుండగా, ఇంతవరకు చాలా పరిమితంగానే ఫారాలుదాఖలు చేయబడ్డాయని ఈ ఆఫీసు ద్వారా తెలుస్తున్నది.

ఈ నెల 14 వ తేదీనాటికి 844 ఫారాలు తీసుకెళ్ళిన నర్సాపురం తాలూకాలో 6 గురు, భీమవరంతాలూకాలో 7 గురుమాత్రం భూమి వివరాలు తెలియజేశారు ఈ రెండు తాలూకాలలోని మొత్తం కుటుంబ కమతాల వివరం ప్రకారం 4119 ఫారాలు తీసుకెళ్ళవలసి వుందని తెలుస్తున్నది.

శ్రీ పెనుపోతుల సింహాచలం మృతి

రాజమండ్రి, ఫిబ్రవరి 19

ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, రాజమండ్రి బ్రాంచ్ స్థాపకులలో ఒకరైన శ్రీ పెనుపోతుల సింహాచలం ఈ నెల 15న స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించారు.

ఆయన మరణానికి పట్టణ కమ్యూనిస్టు కమిటీ 1 వ వార్డు పార్టీశాఖ సంతాపాన్ని తెలియజేస్తూ, తీర్మానించింది.

శ్రీ పెనుపోతుల సింహాచలం రైల్వేలో ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో పి. డబ్ల్యూ. డి ఇన్‌స్పెక్టరు ట్రాలీమాన్‌గా పనిచేస్తూ వచ్చారు.

1948-51 సంవత్సరాల మధ్య ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీ, కార్మిక వర్గంపై సాగించిన దమనకాండ ఫలితంగా అనేక ఇబ్బందులకు గురై, ఒక కుట్ర కేసులో ఇరికించబడి శిక్షించబడటం మూలంగా ఉద్యోగాన్ని కోల్పోయారు.

1945 సంవత్సరంలో రేషనింగ్ డిపార్టుమెంటువారు ఈయన డ్యూటీలో వుండగా కొవ్వూరులో అరెస్టు చేయబడటంవల్ల ఒక రోజంతా రైల్వే కార్మికులు సమ్మె చేశారు ఎక్కడి రైళ్లు అక్కడ నిలిచిపోయాయి. ఆయనను విడిచిపెట్టిన తరువాతనే తిరిగి రైళ్లు కదిలాయి.

1946 లో గ్రెయిన్‌షాపుల్లో జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా రాజమండ్రిలో జరిగిన రైల్వే కార్మికుల సమ్మెకు నాయకత్వం వహించిన వారిలో ముఖ్యులు.

అలాగే ఆనాటి గోదావరి బ్రిడ్జిమీద పని చేసే సుమారు 300 మంది పనివారి పక్షాన [illegible] విషయమై నాయకత్వం వహించి అనేక పోరాటాలను సాగించారు.

1948 సంవత్సరంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. 1950లో ఉద్యోగం పోయినా తాను నమ్మిన సిద్ధాంతం గురించి తన నిరుపేద స్థితిలోగూడ ప్రచారం చేశారు. పార్టీ ఉద్యమాలలో పాల్గొన్నారు. రైల్వే కార్మికోద్యమంతో దగ్గర సంబంధాలను పెట్టుకొని వున్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్స్ యూనియన్ రాజమండ్రి బ్రాంచికి ఈయనను గౌరవ కార్యవర్గ సభ్యుడుగా తీసుకోవటం జరిగింది.

గత మే నెలలో జరిగిన రైల్వే సమ్మె సందర్భంలో నాయకత్వానికి అనేక విషయాలను అందచేస్తూ, ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి చేయూత నిచ్చారు.

రాజ్యలక్ష్మి కాలేజీలో ఎం. కాం. కోర్సులు ఏర్పాటుకు కృషి

రాజమండ్రి, ఫిబ్రవరి 19

రాజ్యలక్ష్మి కళాశాలలో ఎం. కాం. కోర్సు ఏర్పాటుకు త్వరలో విశాఖపట్నం రానున్న యు. జి. సి. తో చర్చింపగలమని ఈనెల 18 వ తేదీన కళాశాలలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆంధ్రా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ యం. ఆర్. అప్పారావు తెలిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ తన్నీరు జుల్లయ్య (ఎం.ఎల్.సి.) అధ్యక్షత వహించారు.

అంతకుముందు కళాశాల కమిటీ కార్యదర్శి స్వాగతం చెప్పి కళాశాల రిపోర్టు ఇచ్చారు.

శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

వెంకటగిరి చేనేత కార్మికుల విజయం

వెంకటగిరి, ఫిబ్రవరి 18

వెంకటగిరి చేనేత కార్మికులు మజూరీ హెచ్చింపుకు పదిరోజులపాటు ఆందోళన జరిపి విజయం సాధించారు.

ఆందోళన ప్రారంభం కావటంతోనే మాస్టర్ వీవర్లు తర్వాతకు దిగి దాపుకు నాలుగు రూపాయలు పెంచటానికి అంగీకరించారు.

మాస్టర్ వీవర్స్ దగ్గర పనిచేసే చేనేత కార్మికులు ఐక్యంగా నిలబడి మజూరీ హెచ్చింపు ఆందోళనలో విజయం సాధించటంతో సహకార సంఘంలో పనిచేసే కార్మికులు కూడా ఆందోళన ప్రారంభించటానికి సంసిద్ధమవుతున్నారు.



కాలేజి విద్యార్థినులచే సాంఘిక, ఆర్థిక సర్వే

విజయవాడ, ఫిబ్రవరి 19

సాంఘిక సేవాదళాల ఆధ్వర్యాన యీనెల 8, 9 తేదీలలో అన్నవరం, అక్కిరెడ్డిగూడెం గ్రామాలలో సాంఘిక, ఆర్థిక సర్వే నిర్వహించబడింది.

అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఆర్.ఆర్ అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. వి. హనుమారెడ్డి నాయకత్వంక్రింద సుమారు 70 మంది విద్యార్థినులు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆ రెండు గ్రామాలలో 176 ఇళ్ళలో 10 ఇళ్ళకు మాత్రమే జయప్రకాశ్, నక్సలైట్ ఉద్యమాల గురించి తెలిసినట్లు సర్వేలో వెల్లడైంది. కులాంతర వివాహాల విషయంలో 24 కుటుంబాలు సుముఖత వెల్లడించాయి.

ఎక్కువమంది పిల్లలు స్కూళ్ళకు పంపబడటంలేదు. తల్లిదండ్రులకు శ్రద్ధ కనిపించటంలేదు అందుకు కారణం [illegible]. వారు 14 ఏళ్ళలోపు పిల్లలను కూడా గతిలేక వ్యవసాయ పనులకు పంపుతున్నారు.

176 కుటుంబాలలో 52 కుటుంబాలు కుటుంబనియంత్రణ పాటిస్తున్నట్లుగాని, లేదా పాటించాలనే అభిప్రాయం వ్యక్తం చేయటంగాని జరిగింది.

అందులో 12 ఇళ్ళకు మాత్రమే విద్యుత్ సరఫరా వుంది.

బస్సు ప్రమాదంలో 19 మందికి గాయాలు

విజయనగరం, ఫిబ్రవరి 18

విజయనగరానికి సుమారు 20 మైళ్ళ దూరంలో గల పూసపాటి రేగ అనే గ్రామం వద్ద శ్రీకాకుళం నుండి హైదరాబాద్ వెళ్ళే ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం జరగడంవల్ల బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణీకులకు దెబ్బలు తగిలినవి. ఇందులో 6 గురు మహిళలు గాయపడ్డారు.

అందులో శ్రీ యం. వెంకట్రామయ్య (55) గుంటూరు జిల్లా తాడికొండ నివాసికి బలమైన దెబ్బ తగిలినందువలన విజయనగరం ప్రభుత్వ మహారాజా ఆసుపత్రిలో చేర్పారు. మిగిలిన వారికి డాక్టర్ కృష్ణమూర్తి ప్రథమ చికిత్స చేశారు.

దూరప్రయాణంచేసే ప్రయాణీకులను తీసుకువెళ్ళే నిమిత్తం రెండవ బస్సు వచ్చే వరకు కొందరు ఆస్పత్రిలోనే వున్నారు.

పోతురెడ్డిపల్లిలో రైతుల ఆస్తుల జప్తులు

మాచవీడు, ఫిబ్రవరి 17

మాచవీడు తాలూకా పోతురెడ్డిపల్లి గ్రామంలోవున్న 14 వందల ఎకరాల మాగాణిలో వర్షాలు లేక ఈ సంవత్సరం 400 ఎకరాలలోనే నాట్లు పడ్డాయి.

అందులోనూ ఎకరానికి 2 బస్తాలచొప్పున ధాన్యం పండింది.

అంతేగాకుండా త్రాగుటకు మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. వరసగా నాల్గుసంవత్సరాలనుండి పంటలులేక రైతులు నానాబాధలు పడుతున్నారు.

ఈ పరిస్థితిని జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకొనిపోయి రుణాల వసూలును ఆపుదల చేయాలని చెప్పియున్నారు.

అయితే ఈనెల 12 వ తేదీన బి.డి.వో సిబ్బందితోసహా వచ్చి రైతుల ఇళ్ళలో చొరబడి సామాన్లు జప్తు చేశారు.

ఈ విషయం ముఖ్యమంత్రికి, ప్రతిపక్ష నాయకులు శ్రీ పి శ్రీకృష్ణకు టెలిగ్రామ్స్ ద్వారా తెలిపి బకాయిల వసూళ్ళు వాయిదా వేయించాలని కోరటం జరిగింది.

ఈ ప్రాంతంలో ఏర్పడిన కరువు పరిస్థితిపై విచారణ జరిపి, బకాయిల వసూళ్ళు వాయిదా వేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు, పోతురెడ్డిపల్లి సర్పంచ్ శ్రీ అక్కినేని సత్యనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆదివాసీలపై పోలీసు కాల్పులు

అహ్మదాబాదు, ఫిబ్రవరి 19

బరోడా జిల్లా బోలియా గ్రామంలో విల్లంబులతో దాడి చేసిన 400 మంది ఆదివాసీలపై 12 మంది ఎస్. ఆర్. పి. పోలీసులు 18 రౌండ్ల కాల్పులు జరిపారని ఇక్కడికి అందిన అధికార సమాచారం తెలిపింది.

ఆదివాసులలో ఎవరైనా మరణించారో లేదో ఎంత మందో తెలియరాలేదు. ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయి.

లాలాజపతిరాయ్ హైస్కూలు టీచర్ల నిరశన

విజయవాడ, ఫిబ్రవరి 17

స్థానిక లాలాజపతిరాయ్ హైస్కూలు ఉపాధ్యాయులు తమ వేతనాలు ఇతర సదుపాయాలు పొందటానికై ఈనెల 11 వ తేదీ నుండి రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు.

రెండోరోజు నిరాహారదీక్షలో శ్రీయుతులు వి. హెచ్. గణపతి శాస్త్రి, ఎ. నరసింహారావు పాల్గొన్నారు.

నిరాహారదీక్ష జరుపుతున్న ఉపాధ్యాయులకు తోడ్పాటును ప్రకటిస్తూ ప్రజలు, ఉద్యోగులు ముఖ్యమంత్రికి టెలిగ్రామ్స్ ఇచ్చారు.

ప్రాంతీయ ఎంప్లాయీస్ సమన్వయ కమిటీ తరఫున, ముఖ్యమంత్రికి, శాసనసభ్యులు శ్రీ పి. శ్రీకృష్ణకు, శాసనమండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావుకు యీ సమస్యలో జోక్యం చేసుకోవాలని కోరుతూ టెలిగ్రామ్స్ ఇవ్వబడ్డాయి.

షాపు ఎంప్లాయీస్ ఆందోళనకు సన్నద్ధం

రాజమండ్రి, ఫిబ్రవరి 17

ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ 1966 చట్టంలోని 40 వ నిబంధన మేరకు గ్రాట్యూటీ సదుపాయాలు కల్పించబడ్డాయని, 40, 41 ఉప నిబంధనలోని రాజీనామా చేయు [illegible] కొట్టివేస్తూ రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చినమీదట, దుకాణాల ఉద్యోగులు కోల్పోయిన హక్కును తిరిగి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగిందని ఈ నెల 10 వ తేదీన శ్రీ పి. వాసుదేవ్ (ఆంధ్రప్రదేశ్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్) పత్రికా గోష్ఠిలో తెలిపారు.

ఇందువలన రాష్ట్రంలో వివిధ వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది ఉద్యోగులు నష్టానికి గురికాబడ్డారని ఆయన తెల్పారు.

మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రత్యేక సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించబడుతుందని ఆ సదస్సులో రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు కార్యక్రమం రూపొందించ గలమని ఆయన చెప్పారు.

సిరిసిల్లలో రైతుల ప్రదర్శన

సిరిసిల్ల, ఫిబ్రవరి 16

సిరిసిల్ల తాలూకా పోతుగల్ గ్రామ రైతులు ఈ నెల 6 తేదీన తాలూకా రైతు సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ పోతుగల్ గోపాలరావు (సర్పంచ్) నాయకత్వాన సిరిసిల్ల బ్లాకు కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

రైతులకు సరఫరాచేస్తున్న ఎరువు బస్తాలు 50 కిలోలు వుండాల్సివుండగా 35, 40 కిలోలబస్తా ఇవ్వడం అక్రమమని వారు బి. డి. వో.కు, సమితి అధ్యక్షులకు మెమొరాండాలు అందచేశారు.

ఆ తరువాత ప్రదర్శన తాలూకాఫీసుకు వెళ్ళి, పోరంబోకు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ మెమొరాండం అందచేశారు.

యువమహిళల సమావేశం

వరంగల్, ఫిబ్రవరి 17

యువమహిళలు, విద్యార్థినుల సమావేశం ఈ నెల 8 వ తేదీన కుమారి యం. విజయ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో రాష్ట్ర యువజన సమాఖ్య కోశాధికారి శ్రీ యం. కాళిదాసు ప్రసంగిస్తూ దేశ రాజకీయ పరిస్థితులను యువ మహిళా కర్తవ్యాన్ని వివరించారు.

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి వెంకట్రాములు, పట్టణ విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ యం. వి. చౌహాన్ ప్రసంగించిన పిదప జూనియర్ కళాశాలలోను బాలికల పాఠశాలలోను 200 సభ్యత్వం చేర్పించుటకు కార్యక్రమం తీసుకొన్నారు.

డా॥ జైచంద్రారెడ్డి స్వస్థత

ఖమ్మం, ఫిబ్రవరి 14

ఈ నెల 8 వ తేదీన అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి ప్రమాదకర పరిస్థితి ఏర్పడిన ప్రముఖ సర్జన్ డా॥ జైచంద్రారెడ్డికి ప్రస్తుతం స్వస్థత చేకూరింది.

స్థానిక డాక్టర్లు ఎ. గోపీ, అప్పారావు ఆయనకు చికిత్స చేశారు. ఆ తరువాత హైదరాబాదు నుండి వచ్చిన హృద్రోగ నిపుణులు ఆయనకు చికిత్స జరిపారు.

యువజనసంఘ కార్యకర్తలపై భూస్వాముల దాడి

శివంపేట ఫిబ్రవరి 20

మెదక్ జిల్లా, నర్సాపురం తాలూకా, శివంపేటలో ఈ నెల 10 వ తేదీ రాత్రి భూస్వాములు గొల్ల వెంకటేశం (సర్పంచ్) అంజయ్య, పైడం అక్కయ్య, గొల్ల కొమురయ్య, కమ్మరి రాములు, బాగవ్వ, కమ్మరి అంజయ్య, పోచయ్య తదితరులు కలసి యువజన ఫెడరేషన్ కార్యకర్తలైన శ్రీయుతులు నర్సింహులు, శంకరయ్య తదితరుల ఇళ్ళపై దాడి జరిపి వారిని ఇళ్ళనుండి బయటకులాగి గొడ్డళ్ళతో కొట్టడంచేత శ్రీ నర్సింహులుకు, శ్రీ శంకరయ్యకు తలపై బలమైన గాయాలు తగిలి స్పృహ లేకుండా పడిపోయారు.

ఈ విషయాన్ని వెంటనే స్థానిక పోలీస్ స్టేషనుకు వెళ్ళి పోలీస్ అధికారులకు తెలియజేయడం జరిగింది. అయితే ఆయన మౌనం వహించారు

సబ్ ఇన్‌స్పెక్టర్ పోలీసు స్టేషన్‌లో గాని, గ్రామంలో గాని లేరు

ఫిబ్రవరి 11 వ తేదీన నర్సాపురం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌కు రిపోర్టు ఇవ్వడం వలన వారిని మెదక్ హాస్పిటల్‌కు పంపించారు. చికిత్స జరుగుతున్నది

ఇంతవరకు దాడి జరిపిన భూస్వాములపై ఎలాంటిచర్య తీసుకోవడంగాని, అరెస్టులు చేయడంగాని జరగలేదు

ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు వెంటనే కల్పించుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. శివరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

విజయవాడ సిటీబస్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

విజయవాడ, ఫిబ్రవరి 20

విజయవాడ సిటీబస్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ ప్రథమ సమావేశం ఈ నెల 16 వ తేదీన సోనోవిజన్ హాలులో శ్రీ సయ్యద్ భాషా అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో కార్మికుల సమస్యలను గురించి సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ జి రాధాకృష్ణమూర్తి కార్యదర్శులు శ్రీ మాలెంపాటి ఉదయభాస్కరరావు, శ్రీ పూర్ణచంద్రరావు ప్రైవేట్ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ లంకా గోవిందరాజులు ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ యం ఆర్ మోహన్ యువజన నాయకులు శ్రీ గంధం పాండురంగారావు శ్రీ కె శేఖర్‌బాబు, ఇనుకవని కార్మికుల యూనియన్ నాయకులు శ్రీ సుధాకర్ తంతి తపాలా ఎంప్లాయీస్ యూనియన్ కన్వీనర్ శ్రీ పి. వెంకటేశ్వరరావులు ప్రసంగించారు

సమావేశంలో యూనియన్‌ను రిజిష్టర్ చేయాలని, కనీస వేతన చట్టాన్ని వర్తింప చెయ్యాలని, ధరలకనుగుణ్యంగా జీతభత్యాలను పెంచాలని యజమానులను కోరుతూ తీర్మానాలు చేశారు.

సిటీబస్ యజమాని శ్రీ చెన్నుపాటి సత్యన్నారాయణ మృతికి సంతాపాన్ని తెలుపుతూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది

ఎంప్లాయీస్ యూనియన్‌ను ఎ. ఐ. టి. యు. సి కి అనుబంధించాలని, సి టి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌లో భాగంగా వుండాలని సమావేశం నిర్ణయించింది.

సమావేశం యీ క్రింది వారిని ఆఫీసు బేరర్లుగాను మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకున్నది అధ్యక్షులుగా శ్రీ మాలెంపాటి ఉదయభాస్కరరావు ఉపాధ్యక్షులుగా శ్రీ జి పాండురంగారావు శ్రీ సయ్యద్ భాషా ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి రాధాకృష్ణమూర్తి, కార్యదర్శులుగా శ్రీ సాంబశివరావు, శ్రీ యస్ పిచ్చయ్య, కోశాధికారిగా శ్రీ జి కోటేశ్వరరావులు ఎన్నికయ్యారు.

కృష్ణా జిల్లా షటిల్ పోటీలు

విజయవాడ, ఫిబ్రవరి 19

కృష్ణాజిల్లా బాడ్మింటన్ (షటిల్ పోటీలు ఈనెల 28 వ తేదీ నుండి మార్చి ఒకటవ తేదీ వరకు స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరగనున్నవి

కృష్ణాజిల్లాకు చెందినవారు మాత్రమే ఈనెల 26వ తేదీలోగా తమ దరఖాస్తులను పంపాలని జిల్లా షటిల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సి హెచ్ రామలింగేశ్వరరావు, రైల్వే ఇన్‌స్టిట్యూట్, విజయవాడ-1 కోరుతున్నారు.

సభలు- సమావేశాలు

కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 25 ఉదయం 10 గంటలకు విజయవాడలో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

పామిల్లు డివిజన్ - రాజమండ్రి

మారుజాతి కలప వేలము

స్థలము	తేది కాలము	సరుకు వివరము, పరిమాణము
గవర్నమెంటు టింబరు డిపో, రాజమండ్రి	13-3-75 గం॥ 10లు	సుమారు 900 ఘ॥ మీ॥ మారుజాతి కలప మరియు లాట్లువారిగా.
గవర్నమెంటు సామిల్లు, రాజమండ్రి	3-3-75 10-3-75 17-3-75 మరియు 24-3-75 గం॥ 9 లు	మారుజాతి కోత సైజులు ప్రతి వారము సుమారు 200 ఘ॥ మీ॥ జాతి మరియు లాట్లువారీగా.
	5-3-75 మరియు 12-3-75 గం॥ 11లు	మారజాతి కలప కోతకద్దు వేలము. రెండు లేక మూడు లాట్లు-లాటుకు సుమారు 15 ఘ॥ మీ॥
	1-3-75 గం॥ 11లు	1-4-75 నుండి 25-4-75 వరకు చిత్తపొట్టు తీసుకొను హక్కు. సుమారు రోజుకు 60-80 బస్తాలు.

ఇతర వివరములు, షరతులు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి-2 నుండి పొందవచ్చును

(సం.) పి. సుబ్బారావు,
జిల్లా అటవీ అధికారి
సామిల్లు డివిజన్, రాజమండ్రి

No. 236/Advt/75 dt. 17 2 75

టెండరు నోటీసు

ప్రాంతీయ కేంద్రాలకు కావలసిన అభివృద్ధి చేసిన టూల్సు మరియు పరికరాలు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు రూపు రేటులో కోరబడుచున్నవి

టెండరు డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్ (ఆర్ ఐ పి) అనంతపూర్ వారికి 10-3-75 సాయంత్రం 3-00 గంటలలోపల చేరాలి టెండర్లు 10-3-75 సాయంత్రము 3-30 గంటలకు అప్పటికి హాజరైన ప్రతినిధుల సమక్షంలో డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్ (ఆర్ ఐ పి) అనంతపూర్ వారిచే తెరువబడును.

టెండరు షరతులు, నిబంధనలు టూల్సు, పరికరాలలిస్టు వాటి నమూనాలు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ప్రాజెక్టు ఆఫీసర్ (ఆర్ ఐ పి), అనంతపూర్ వారికి ఒక్కొక్కదానికి వెలకు రు 5/- లు (అయిదు రూపాయలు మాత్రం, తిరిగి వాపసు ఇవ్వబడదు, మనియార్డరుద్వారా 4-3-1975 వ తారీకు లోపుగాగాని చెల్లించి పొందవచ్చును

డిస్ట్రిక్టు కలెక్టర్,
ఇండస్ట్రీస్ వింగ్)
అనంతపూర్

No. 239/Advt/75 dt. 1?-2-75

టెండరు నోటీసు

సుమారు 1,500 పేజీలుగల 11 ప్రచురణలు ప్రింటింగ్ చేయుటకు సీలువేసిన టెండర్లు 28-2-1975 వ తేదీ మధ్యాహ్నం గం॥ 12-00 ల వరకు డైరెక్టరు ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ముఖరంజాహిరోడ్, హైదరాబాద్-500001 వారిచే కోరబడుచున్నవి

పూర్తి వివరములు, షరతులతో కూడిన టెండరు పత్రములకు గాను రూ 2/- (రెండు రూపాయలు మాత్రము) నగదుగా చెల్లించిగాని, లేదా డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, హైదరాబాద్ వారి పేర మని ఆర్డరుద్వారా గాని చెల్లించి 19-2-1975 వ తేదీనుండి 26-2-1975 వ తేదీవరకు (సెలవు రోజులు కలుపుకొని) కార్యాలయపనిచేయు ఏరోజునైనా పనిగంటలలో మధ్యాహ్నము 3 గంటల వరకు పొందవచ్చును. టెండరు 28-2-75 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు డిపార్టుమెంటునందు అప్పటికి హాజరైన టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటు వారిచే గాని, లేదా వారిచే నియమితులైన వారిచే తెరువబడును.

హైదరాబాద్, 1?-2-75 } ఫర్ డైరెక్టర్.

2 6? Advt/75 D 1?-2-75

పి.పి.డబ్ల్యు.డి. హైదరాబాదు

సవరణ

హైదరాబాదులో సి ఆర్ పి యఫ్ (గ్రూపు సెంటర్)కు ఆఫీసర్స్ మెస్ నిర్మాణం కొరకు ప్రకటన వెలువడు davp 6?(?4)74 టెండర్లు కోరుతూ ఈ పత్రికలో 6.2.75న ప్రకటించబడినది టెండర్లు తీసుకొను తేదీ 15.2 75 నుండి 18.2 75 కు పొడిగించబడినది. టెండరు ఫారములు 24.2 75 వరకు లభించును. ఇతర షరతులలో మార్పులేదు

davp 63? (850)/74

తంతి తపాల శాఖ

విశాఖపట్నం లెవెల్ కమ్యూనికేషన్స్ బిల్డింగ్‌లో ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ మరియు పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి & టి ఎలక్ట్రికల్ డివిజన్, మద్రాసు 8 వారిచే 5-3-75 సాయంత్రం 3.00 గంటల వరకు కోరబడుచున్నవి ఎస్టిమేటు మొత్తం రు. 48,348 షరతులు, టెండరు ఫారములకొరకు రు. 5/- లు నగదుగాని, లేక మనియార్డరు ద్వారా గాని చెల్లించి వీరి కార్యాలయము/ అసిస్టెంట్ ఇంజనీర్, పి అండ్ టి. ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ హైదరాబాద్ వారి కార్యాలయము నుండి ఎన్‌లిస్‌మెంటు సర్టిఫికెటు ప్రస్తుత ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ దాఖలుచేసి ది. 4-3-75 తేదీ సాయంత్రం 4 గంటల వరకు పొందవచ్చును వివరాలకు: ది 19-2-75 తేదీ నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

Davp 71? (610) 74

ఇండియన్ బ్యాంక్

(భారత ప్రభుత్వ యాజమాన్యం క్రింద నడిచేది)
హెచ్. ఒ: 17, నార్త్ బీచ్‌రోడ్, మద్రాసు 600001,

నేడు మూడు బ్రాంచీలను
ప్రారంభిస్తున్నామని సంతోషంగా ప్రకటిస్తున్నాము.

1. నల్గొండ బ్రాంచి
5-4/2ఎ రాష్ట్రపతిరోడ్, నల్లగొండ,
ఆంధ్రప్రదేశ్‌లో
శ్రీ వి. వి. విలియమ్స్, (ఐ ఏ యస్)
నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేస్తారు,
శ్రీ కె రంగారెడి
నల్లగొండ జిల్లాపరిషత్ ఛైర్మన్ అధ్యక్షత వహిస్తారు.

2. బి-1596- మొదటి అంతస్తు
కచేరి రోడ్డు క్లాక్‌టవర్ వద్ద,
లూధియానా, పంజాబ్

3. పటేల్ చాంబర్స్
కాశీ విశ్వనాథ్ రోడ్,
జామ్‌నగర్, గుజరాత్

అన్ని రకాల బ్యాంకింగ్ సర్వీసులకు పై బ్రాంచీలలో దేనిలోనైనా దయచేయండి.

భారత దేశమంతటా 509 బ్రాంచిలద్వారా
మీ ప్రయోజనాలకై కృషిచేసే బ్యాంకు



SISTA'S MICO 3072 TL



MICO SERVICE

ఒక్క మైకో సర్వీసు కేంద్రాలు మాత్రమే మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపును జాగ్రత్తగా చూచుటకు వలయు సాధనాలతో ఏర్పాటైనాయి. అసలైన మైకో విడిభాగాలు, డెలివరీ వాల్వులు, నోజిల్‌లు మరియు ఫిల్టర్ ఇన్సర్ట్‌లు. తక్షణ అజమాయిషీ నిమిత్తం నిపుణులైన మైకో సుశిక్షితులైన టెక్నీషియన్లు మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపునుంచి అధిక ప్రయోజనం పొందండి.

MICO
LICENCE BOSCH

అనుమతింపబడిన విక్రేత:
శ్రీ దుర్గా డీసెల్ హౌస్
గోపాల్ రెడ్డి రోడ్, గవర్నర్‌పేట,
విజయవాడ 520 002

రెండురోజులలోన నీకలలు పండేను
సిరులు నిండేను

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

మొదటి బహుమతి రు.1,00,000
ప్రతి సీరీసులో అనేక వేల బహుమతులు

మూడవ డ్రా. ఫిబ్రవరి 23, 1975
టికెట్ ఖరీదు రు. 1/-

వినవోయి వినవోయి సిరి వేల్పు పిలుపు
కొనవోయి కొనవోయి టికెట్టు నేడొకటి

బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయ బడినవి

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
5-8-55 నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001









నేడే విడుదల!
ఉదయంఆటతో ప్రారంభం!
(ఉ॥ గం 7 46 ని ॥)

తారకరామా పిక్చర్స్ వారి
కథానాయకుని కథ
దర్శకత్వం: డి. యోగానంద్ నిర్మాత కె డి వి ప్రసాద్, బి ఇ
మాటలు: మోదుకూరి జాన్సన్ సంగీతం: కె.వి. మహదేవన్ ఛాయాగ్రహణం: జె. సత్యనారాయణ ఎడిటింగ్. జి. కందస్వామి ఆర్ట్: యస్. కృష్ణారావు
ఆంధ్ర: విజయా కంబైన్స్ నైజాం: శ్రీ తారకరామా ఫిలింస్ సీడెడ్: విజయలక్ష్మి మూవీస్ మైసూర్: సంతోష్ పిక్చర్స్



2 వ వారం

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్సు అసోసియేషన్ (విజయవాడ)
ఎన్నిక చేసిన ఉత్తమ చిత్రం తాత-మనవడు!
ఫిలింక్రిటిక్స్ అసోసియేషన్ (హైద్రాబాద్)
ఎన్నిక చేసిన ఉత్తమ చిత్రం: తాత-మనవడు
ఆంధ్రపత్రిక బాలెట్‌పోటీలో ఉత్తమ చిత్రం.. తాత-మనవడు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే
1972లో ఉత్తమ చిత్రం తాత-మనవడు
1973లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే
ఉత్తమ చిత్రం .. సంసారం-సాగరం
1975లో 4 కోట్ల ఆంధ్రప్రజలచే
ఉత్తమ చిత్రంగా
ప్రశంసలందుకుంటున్న చిత్రం...

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
చదువు-సంస్కారం
ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత
కె రాఘవ

కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
రాజశ్రీ

సంగీతం రమేష్‌నాయుడు కెమెరా మధుసూదన్ ఎడిటింగ్ బాలు ఆర్ట్ సి.హెచ్.ఇ. ప్రసాద్‌రావు
ఆంధ్ర తారకరామ సీడెడ్: నవభారత్ నైజాం: శ్రీ తారకరామ మైసూరు: శ్రీ వెంకటేష్ పిక్చర్స్ (బెంగుళూరు)

చదువు-సంస్కారం చదువు-సంస్కారం చదువు-సంస్కారం చదువు సంస్కారం చదువు-సంస్కారం చదువు-సంస్కారం చదువు-సంస్కారం చదువు-సం

THARAKARAMA

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు ఎడిటర్ : సి. రాఘవాచారి. ముద్రణ స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ—520004 రి. No 1138/57.